





కోటప్పకొండ శ్రీ త్రికోటేశ్వర స్వామి దేవస్థానం

ఉద్దండుల కోట.. నరసరావుపేట



రాజకీయాలకు రాజధాని, కళలకు కాణాచి, ఉద్యమాలకు ఊపిరి, సాహిత్యానికి సాగర సంగమం... ఇలా నరసరావుపేట అసెంబ్లీ నియోజకవర్గం అన్ని రంగాల్లో రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు పొందింది. ఫ్యాక్షన్ రాజకీయాలకు, బాంబుల సంస్కృతికి, కులాల పోరుకు కొన్నేళ్లు వేదికగా నిలిచింది. రాష్ట్రంలోనే కాక దేశంలోనే ఒక విశిష్టమైన స్థానాన్ని సొంతం చేసుకుంది. ఇలాంటి గుర్తింపును రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి తీసుకువచ్చారు. దేశంలోనే అనేక ఉన్నత పదవులు అలకరించిన కాసు బ్రహ్మానందరెడ్డి ఇక్కడి నుంచే రాజకీయాలను శాసించారు. రాజకీయ ఉద్దండులకు నరసరావుపేట నిలయం. ఇక్కడినుంచి శాసన సభ్యులుగా గెలుపొందిన వారిలో ముగ్గురు మినహా మిగిలిన నేతలందరూ అత్యున్నత పదవులను అలంకరించటం విశేషం. వరుసగా ఐదుసార్లు కోడెల శివప్రసాదరావు విజయం సాధించారు. మూడు సార్లు ఇక్కడినుంచి ఎమ్మెల్యేగా కాసు వెంకట కృష్ణారెడ్డి గెలుపొందారు. ఆంధ్రరాష్ట్ర తొలి స్పీకరుగా నల్లపాటి వెంకట్రామయ్య చౌదరి, రాష్ట్ర ముఖ్యమంత్రిగా కాసు బ్రహ్మానందరెడ్డి, నవ్యాంధ్ర తొలి శాసన సభాపతిగా డాక్టర్ కోడెల శివప్రసాదరావు, మంత్రిగా కాసు వెంకట కృష్ణారెడ్డిలు పని చేయటంతో ఈ నియోజకవర్గం ప్రత్యేకత సంతరించుకుంది.

- ఎమ్మెల్యేలుగా ఎన్నికైంది ఏడుగురే..!
- ముఖ్యమంత్రి.. కేంద్రమంత్రి.. గవర్నర్‌గా కాసు బ్రహ్మానందరెడ్డి
- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తొలి స్పీకరుగా నల్లపాటి వెంకట్రామయ్య చౌదరి
- నవ్యాంధ్రప్రదేశ్ తొలి స్పీకర్‌గా డాక్టర్ కోడెల శివప్రసాదరావు
- వరుసగా ఐదుసార్లు గెలిచిన కోడెల
- మూడు సార్లు అసెంబ్లీకి వెళ్ళిన కాసు

ఓటర్లు

మొత్తం ఓట్లు :	2,29,533
పురుషులు :	1,11,756
మహిళలు :	1,17,748
థర్డ్ జండర్ :	29

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి) ఉమ్మడి జిల్లాకు గుంటూరు కేంద్రం అయినప్పటికీ రాజకీయాలకు కేంద్రంగా నరసరావుపేట భాసిల్లింది. 1952లో ఈ నియోజక వర్గం ఏర్పడింది. ఇప్పటికి 15 సార్లు అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఏడుగురు అభ్యర్థులు మాత్రమే ఇప్పటివరకు ఎన్నిక కావటం విశేషం. 1952కు ముందు నరసరావుపేట నియోజకవర్గం వినుకొండ, మాచర్ల, గురజాల నియోజకవర్గాలతో కలసి వుండేది. నరసరావుపేట కేంద్రంగా ఏర్పాటైన అసెంబ్లీ నియోజకవర్గంలో 2006లో జరిగిన పునర్విభజన అనంతరం మునిసిపాలిటీతో పాటు రొంపిచర్ల, నరసరావుపేట రూరల్ మండలాలు వున్నాయి.

తొలి ఎన్నికలో..

1952లో జరిగిన తొలి ఎన్నికల్లో మాజీ ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి సోదరుడు కాసు వెంగళరెడ్డిపై కేఎంపీ పార్టీ తరఫున నల్లపాటి వెంకట్రామయ్య చౌదరి గెలుపొందారు. నల్లపాటి ఆంధ్ర రాష్ట్ర తొలి స్పీకరుగా పనిచేశారు. 1955లో నల్లపాటి వెంకట్రామయ్య చౌదరి కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసి సీపీఐ అభ్యర్థి కె.రంగారావుపై వరుసగా రెండవ సారి విజయం సాధించారు. 1962లో చిలకలూరిపేట మండలం కమ్మవారిపాలేనికి చెందిన చాపలమడుగు రామయ్య చౌదరి గెలుపొందారు. ఆయన తొలి పార్లమెంట్‌కు నరసరావుపేట లోక్‌సభ స్థానం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికయ్యారు. 1967లో జరిగిన ఎన్నికల్లో స్వతంత్ర్య పార్టీ అభ్యర్థి కొత్తూరి వెంకటేశ్వర్లుపై మాజీ సీఎం కాసు బ్రహ్మానందరెడ్డి విజయం సాధించారు. కొత్తూరు వెంకటేశ్వర్లు 1962, 1967, 1972 ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా, 1978 ఎన్నికల్లో జనతా పార్టీ అభ్యర్థిగా వరుసగా నాలుగు సార్లు పోటీ చేసి ఓటమి చెందారు.

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతో..

1983 వరకు నరసరావుపేట నియోజక వర్గం కాసు వంశానికి కంచుకోటగా వుంది. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతో కాసు కోటకు బీటలు వారాయి. ఎన్‌టీఆర్ పిలుపుతో రాజకీయాల్లోకి వచ్చిన డాక్టర్ కోడెల శివప్రసాదరావు 1983లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి నరసరావుపేట నుంచి విజయం సాధించారు. అప్పటి నుంచి 1999 వరకు వరుసగా ఐదుసార్లు కోడెల విజయకేతనం ఎగుర వేశారు. 2004, 2009లో జరిగిన ఎన్నికల్లో కాసు వెంకట కృష్ణారెడ్డి కాంగ్రెస్ నుంచి పోటీ చేసి తెలుగుదేశం అభ్యర్థి కోడెలపై వరుసగా రెండుసార్లు విజయం సాధించారు. 2014 ఎన్నికల్లో తెలుగుదేశం పొత్తుతో బీజేపీ ఇక్కడ పోటీ చేసింది. బీజేపీ అభ్యర్థి డాక్టర్ నలబోతు వెంకటరావుపై వైసీపీ అభ్యర్థిగా డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి శాసన సభ్యుడిగా విజయం సాధించారు. 2019 ఎన్నికల్లో వరుసగా రెండోసారి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఉమ్మడి గుంటూరు జిల్లాలోనే 32,277ఓట్ల మెజార్టీతో రికార్డు నెలకొల్పారు. ఇప్పటివరకు ఇదే అత్యధిక మెజార్టీ కావడం విశేషం. నియోజకవర్గం నుంచి రెండు సార్లు ఎమ్మెల్యేలుగా నల్లపాటి వెంకట్రామయ్య చౌదరి, డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఎన్నికయ్యారు. చాపలమడుగు రామయ్య చౌదరి, దొండేటి కృష్ణారెడ్డి వీరు ఒక్కసారి మాత్రమే శాసనసభ్యునిగా ఎన్నికయ్యారు.

నియోజక వర్గ స్వభావం..

ఇక్కడ జరిగే ఎన్నికల్లో పట్టణ ఓటర్ల తీర్పుపై అభ్యర్థుల గెలుపు ఓటములు ఆధారపడి వుంటాయి. పట్టణ ఓటర్ల కంటే గ్రామాలలో ఓటర్ల సంఖ్య అధికం. గ్రామాలు పార్టీల వారీగా విభజించబడి వున్నాయి. రాజకీయ సమీకరణల వారీగా గ్రామాల్లో ఓట్లు పోలవుతాయి. ఈ నేపథ్యంలో పట్టణవాసులు తీసుకొనే నిర్ణయం పైనే అభ్యర్థుల విజయం ఆధారపడి వుంది.

మళ్లీ డాక్టర్ల మధ్యే పోటీ

నరసరావుపేట అసెంబ్లీ స్థానానికి ఇరువురు డాక్టర్లు ఎన్నికల బరిలో దిగారు. తెలుగుదేశం అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవిందబాబు, వైసీపీ అభ్యర్థిగా డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తలపడుతున్నారు. వీరు ఇరువురు 2019 ఎన్నికల్లో పోటీ చేశారు. చదలవాడపై గోపిరెడ్డి గెలుపొందారు. మరోసారి వీరు ఇద్దరు అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. గత ఎన్నికల్లో ఓటమి చెందిన అరవిందబాబుకు నియోజకవర్గ ఓటర్ల నుంచి సానుభూతి లభిస్తోంది. ఇరువురి మధ్య పోరు పోటాపోటీగా సాగుతోంది. తనకు ఒక ఛాన్స్ ఇవ్వాలని ఓటర్లుకు అరవిందబాబు విజ్ఞప్తి చేస్తున్నారు.

మూడుసార్లు ఎమ్మెల్యేగా కాసు కృష్ణారెడ్డి..


1978లో జరిగిన ఎన్నికల్లో రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన కాసు వెంకట కృష్ణారెడ్డి ఆవుదూడ గుర్తుపై గెలుపొందారు. రాష్ట్రమంత్రిగా పనిచేశారు. 1985, 1999 ఎన్నికల్లో పరాజయం పాలైన కాసు, 2004, 2009లలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నరరావుపేట ఎమ్మెల్యేగా విజయం సాధించారు. కృష్ణారెడ్డి రాష్ట్ర ఆహార, పౌర సరఫరాలు, తూనికలు, కొలతలు, పౌర సంబంధాల శాఖ, రాష్ట్ర సహకార శాఖ మంత్రిగా కాసు పని చేశారు. కోట్లాది రూపాయలతో నియోజకవర్గంలో విస్తృతంగా కాసు అభివృద్ధి పనులు చేపట్టారు. నరసరావుపేట నుంచి కాసుకు కుటుంబానికి చెందిన ముగ్గురు నేతలు పోటీ చేశారు. కాసు బ్రహ్మానందరెడ్డి, ఆయన సోదరుడు కాసు వెంగళరెడ్డి, వెంగళరెడ్డి కుమారుడు కాసు వెంకట కృష్ణారెడ్డి పోటీ చేశారు. వెంగళరెడ్డి ఓటమి చెందారు. ఈ కుటుంబానికి చెందిన మూడవ తరం కృష్ణారెడ్డి కుమారుడు కాసు మహేష్‌రెడ్డికి గత ఎన్నికల్లో ఇక్కడ నుంచి పోటీచేసే అవకాశం దక్కకపోవడంతో ఆయన గురజాల నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు.

నియోజకవర్గ చరిత్ర

సంవత్సరం	విజేత	పార్టీ	రన్నరప్	పార్టీ	ఆధిక్యం
1952	నల్లపాటి వెంకట్రామయ్య	కేఎంపీపీ	కేవీరెడ్డి	కాంగ్రెస్	4,574
1955	నల్లపాటి వెంకట్రామయ్య	కాంగ్రెస్	కే రంగారావు	సీపీఐ	12,063
1962	చాపలమడుగు రామయ్యచౌదరి	కాంగ్రెస్	కొత్తూరి వెంకటేశ్వర్లు	స్వతంత్ర	2,656
1967	కాసు బ్రహ్మానందరెడ్డి	కాంగ్రెస్	కొత్తూరి వెంకటేశ్వర్లు	స్వతంత్ర	13,699
1972	దొండేటి కృష్ణారెడ్డి	కాంగ్రెస్	కొత్తూరి వెంకటేశ్వర్లు	స్వతంత్ర	14,587
1978	కాసు వెంకట కృష్ణారెడ్డి	కాంగ్రెస్	కొత్తూరి వెంకటేశ్వర్లు	జనత	6,905
1983	డాక్టర్ కోడెల శివప్రసాదరావు	టీడీపీ	బీ సుబ్బారెడ్డి	కాంగ్రెస్	14,557
1985	డాక్టర్ కోడెల శివప్రసాదరావు	టీడీపీ	కాసు వెంకట కృష్ణారెడ్డి	కాంగ్రెస్	2,064
1989	డాక్టర్ కోడెల శివప్రసాదరావు	టీడీపీ	ఎం రాధాకృష్ణమూర్తి	కాంగ్రెస్	9,155
1994	డాక్టర్ కోడెల శివప్రసాదరావు	టీడీపీ	దొడ్డా బాలకోటిరెడ్డి	కాంగ్రెస్	9,300
1999	డాక్టర్ కోడెల శివప్రసాదరావు	టీడీపీ	కాసు వెంకట కృష్ణారెడ్డి	కాంగ్రెస్	14,306
2004	కాసు వెంకటకృష్ణారెడ్డి	కాంగ్రెస్	కోడెల శివప్రసాదరావు	టీడీపీ	15,495
2009	కాసు వెంకటకృష్ణారెడ్డి	కాంగ్రెస్	కోడెల శివప్రసాదరావు	టీడీపీ	5,971
2014	డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి	వైసీపీ	నలబోతు వెంకటరావు	బీజేపీ	15,766
2019	డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి	వైసీపీ	చదలవాడ అరవిందబాబు	టీడీపీ	32,277

విశిష్టత..

నియోజక వర్గానికి రాజకీయ ఖిల్లాగా పేరుంది. మల్రాజు వంశస్థులు ఇక్కడ జమిందారులుగా వున్నారు. 1797 నుంచి నరసరావుపేట కేంద్రంగా జమీందారుల పరిపాలన కొనసాగింది. 1952 వరకు ఇక్కడ పరిపాలన అంతా జమిందారుల చేతు ల్లోనే వుండేది. నియోజకవర్గం ఏర్పడిన నాటి నుంచి రాజకీయాలకు వేదికగా మారింది. స్వాతంత్రోద్యమంలో త్రివేణి పత్రికను నిర్వహించి కోలవెన్ను రామకోటేశ్వరరావు దేశంలోనే ప్రత్యేక గుర్తింపు పొందారు. రాజకీయాల్లో కాసు వెంగళరెడ్డి, కాసు బ్రహ్మానందరెడ్డి, నల్లపాటి వెంకట్రామయ్య చౌదరి, కాసు వెంకట కృష్ణారెడ్డి, డాక్టర్ కోడెల శివప్రసాదరావులు రాష్ట్రంలోనే గుర్తింపు పొందిన నాయకులు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణం అనంతరం నియోజకవర్గం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందింది. ప్రముఖ శైవక్షేత్రం కోటప్పకొండ శ్రీ త్రికోటేశ్వరస్వామి ఆలయం రాష్ట్ర ప్రసిద్ధి చెందింది. కోటప్పకొండ శైవక్షేత్రం అసాధారణ అభివృద్ధి చెందింది. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో అప్పటి ముఖ్యమంత్రి ఎన్‌టీఆర్ కోటప్పకొండకు ఘాట్‌రోడ్డుకు శ్రీకారం చుట్టారు. సీఎంగా చంద్రబాబు హయాంలో ఘాట్‌రోడ్డు నిర్మాణాన్ని పూర్తిచేసి ప్రారంభించారు. శ్రీ త్రికోటేశ్వరస్వామి దేవాలయం పునర్‌నిర్మాణం చేశారు. కోటప్పకొండ అభివృద్ధికి డాక్టర్ కోడెల శివప్రసాదరావు విశేషంగా కృషి చేశారు. పర్యాటక కేంద్రంగా కూడా గుర్తింపు వుంది. కోటప్పకొండ తిరునాళ్లకు రాష్ట్ర పండుగ హోదా కల్పించేందుకు కాసు వెంకటకృష్ణారెడ్డి కృషి చేశారు. నరసరావుపేట పట్టణ రక్షిత మంచినీటి పథకం దేశంలోనే అరుదైనది. రూపాయి ఖర్చు లేకుండా విద్యుతుతో పనిలేకుండా పట్టణానికి రెండు పూటలా తాగునీటిని అందిస్తున్న ఘనత పథకం సొంతం. పూర్తిగా గ్రావిటీపై నీటి సరఫరా జరుగుతుంది. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా వేసవిలో కూడా రెండు పూటలా నరసరావుపేటలో మంచి నీటి సరఫరా జరుగుతుండటం విశేషం.




నల్లపాటి వెంకట్రామయ్య చౌదరి




చాపలమడుగు రామయ్య చౌదరి



కాసు బ్రహ్మానందరెడ్డి



దొండేటి కృష్ణారెడ్డి



డాక్టర్ కోడెల శివప్రసాదరావు



కాసు వెంకట కృష్ణారెడ్డి



డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

నరసరావుపేట అసెంబ్లీ సెగ్మెంట్‌లో కులాల వారీగా ఓట్ల వివరాలు

కులం	మునిసిపాల్టీ	నరసరావుపేట రూరల్	రొంపిచర్ల	మొత్తంఓట్లు
కమ్మ	7,242	11,801	8,771	27,314
రెడ్డి	6,409	8,689	12,395	27,493
ముస్లీం	17,943	8,653	1,940	28,536
కాపు	15,474	4,615	2,874	22,963
మాదిగ	7,285	8,480	5,390	21,075
మాల	3,754	7,694	4,565	16,013
వడ్డెర	8,776	4,121	3,781	16,678
వైశ్య	13,543	785	778	15,106
యాదవ	3,085	4,380	2,955	10,420
రజక	2,022	2,520	1,795	6,337
ముదిరాజ్	2,035	3,049	521	5,605
ఎరుకల	1,485	1,775	1,177	4,387
యానాది	1,840	825	1,230	3,895
బ్రాహ్మణ	2,620	465	365	3,450
నాయి బ్రాహ్మణ	1,879	818	130	2,875
తోగటి	1,905	202	285	2,392
విశ్వ బ్రాహ్మణ	1,687	260	315	2,262
పద్మశాలి	1,630	85	34	1,749
ఆరెమరాట	1,445	16	29	1,490

నియోజకవర్గ ముఖచిత్రం



దేశ రాజకీయాలను శాసించిన 'కాసు'

నరసరావుపేట నుంచి కాసు బ్రహ్మానందరెడ్డి దేశ రాజకీయాలను శాసించారు. మారుమూల గ్రామమైన నాదెండ్ల మండలం తూబాడు రైతు కుటుంబంలో జన్మించిన కాసు బ్రహ్మానందరెడ్డి అంచెలంచెలుగా ఎదిగి రాష్ట్ర ముఖ్యమంత్రిగానే కాక కేంద్రంలో సైతం ఎన్నో ప్రతిష్ఠాత్మక పదవులు అలంకరించారు. చేపట్టిన ప్రతి పదవికి వన్నె తెచ్చిన ఘనత బ్రహ్మానందరెడ్డిది. జాతీయోద్యమం కాలంలో జిల్లాలో జరిగే ప్రతి ప్రతి కార్యక్రమంలో ముందుడేవారు. సత్యాగ్రహ ఉద్యమం సందర్భంగా నాలుగు నెలలు బ్రహ్మానందరెడ్డి కారాగార శిక్ష అనుభవించారు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పనిచేసి జైలులో 1945 జనవరి వరకు ఉన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ ప్రధాన పాత్ర పోషించి లాల్ బహదూర్ శాస్త్రి ప్రధాని కావటానికి కారకులయ్యారు. 1956లో రాష్ట్ర ఆర్థికశాఖ బాధ్యతను చేపట్టారు. బ్రహ్మానందరెడ్డి ఆ తర్వాత రాష్ట్రముఖ్య మంత్రి అయ్యారు. రాష్ట్ర మూడో ముఖ్యమంత్రిగా 1964 ఫిబ్రవరి 23న ప్రమాణ స్వీకారం చేశారు. 1971 సెప్టెంబరు 2 వరకు సీఎంగా కొనసాగారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు బ్రహ్మానందరెడ్డి రికార్డును అధిగమించారు. ఆవుదూడ గుర్తుతో 1978 ఎన్నికల్లో రాష్ట్రంలో బ్రహ్మానందరెడ్డి పార్టీ పోటీ చేసింది. 30 అసెంబ్లీ స్థానాలను గెల్చుకొంది. అనంతరం ఇందిర, బ్రహ్మానందరెడ్డి కాంగ్రెస్ పార్టీలు విలీనం అయ్యాయి. కేంద్ర ప్రభుత్వంలో కమ్యూనికేషన్లు, హోంశాఖ, పరిశ్రమల శాఖలను సమర్థంగా నిర్వహించారు. ఆయన ఆయా శాఖలకు మంత్రిగా ఉన్న కాలంలో అనేక సంస్కరణలు చేపట్టారు. ఏఐసీసీ అధ్యక్షుడిగా, మహారాష్ట్ర గవర్నర్‌గా పనిచేశారు. వ్యవసాయ అభివృద్ధికి కృషిచేశారు. నాగార్జున సాగర్ క్రస్ట్ గేట్ల నిర్మాణానికి కృషి చేశారు. నరసరావుపేట పట్టణ ప్రజలకు మొదటిసారిగా రక్షిత మంచి నీటి పథకం చేపట్టి రక్షిత నీటిని అందించిన ఘనత ఆయనకు దక్కింది. 1994 మే 20న ఆయన మృతిచెందారు.

కోడెల 'కోట'

నరసరావుపేట నియోజకవర్గంలో మంత్రి డాక్టర్ కోడెల శివప్రసాదరావు సుస్థిర స్థానాన్ని సంపాదించారు. రెండు దశాబ్దాలకుపైగా ఇక్కడ కోడెల హవా కొనసాగింది. పట్టణంలో వైద్యవృత్తిలో ఉన్న కోడెల.. ఎన్టీఆర్ పిలుపుతో రాజకీయ రంగప్రవేశం చేశారు. 1983 వరకు కాసు వంశానికి నరసరావుపేట కంచుకోటగా ఉంది. 1983 అసెంబ్లీ ఎన్నికల్లో కోడెల పోటీచేసి విజయం సాధించారు. అప్పటినుంచి నరసరావుపేట కోడెల కోటగా మారిపోయింది. వరుసగా ఐదు సార్లు గెలుపొందారు. మంత్రిగా ఐదు క్యాబినెట్ శాఖలు సమర్థంగా నిర్వహించారు. 1987లో హోంమంత్రిగా తొలిసారి మంత్రి పదవిని చేపట్టారు. 1995లో భారీ, మధ్యతరహా నీటి పారుదల శాఖ మంత్రిగా పనిచేశారు. 1996లో మంత్రివర్గ మార్పుల్లో పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రిగా 1999వరకు కొనసాగారు. 2001లో తిరిగి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. 2002లో జరిగిన మంత్రివర్గ మార్పులు చేర్పుల్లో కోడెల వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా పనిచేశారు. 2014 ఎన్నికల్లో ఆరవసారి ఎమ్మెల్యేగా సత్తెనపల్లి నుంచి గెలుపొంది నవ్యాంధ్రప్రదేశ్ తొలి స్పీకర్‌గా పనిచేశారు. నరసరావుపేట నియోజకవర్గ అభివృద్ధిలో ఆయనది చెరగని ముద్ర. కోడెల అంటే అభివృద్ధి.. అభివృద్ధి అంటే కోడెల అన్నంతగా గుర్తింపు పొందారు. పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు కోడెల రక్షితత మంచినీటి పథకాన్ని విస్తరింపచేశారు. అయన కృషి ఫలితంగా పట్టణంలో రెండు పూటలా నీటి సరఫరా జరుగుతోంది. పట్టణ రూపురేఖలు మార్చిన ఘనత అయనది. పట్టణంలో రోడ్లు విస్తరణ, నూతన రహదారుల నిర్మాణం, క్రీడా ప్రాంగణం, సాంస్కృతిక కేంద్రం భువన చంద్ర టౌన్ హాలు, రోడ్ల విద్యుదీకరణ, పార్కుల నిర్మాణం, షాదీఖానా, స్కూల్ భవనాలు, తదితర పనులను పూర్తి చేయడంలో కోడెల కీలక పాత్ర పోషిం చారు. నియోజకవర్గంలోని గ్రామాల్లో విస్తృతంగా అభివృద్ధి చేశారు. 2019 సెప్టెంబర్ 16న ఆయన మృతి చెందారు.

ప్రణాళికాబద్ధంగా ఎన్నిక ప్రక్రియలు

- ఆర్‌వోలకు ఎన్నికల అధికారి వేణుగోపాల్‌రెడ్డి సూచన

గుంటూరు, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం అవసరమైన అన్ని ప్రక్రియలను రిటర్నింగ్ అధికారులు ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి ఆదేశించారు. ఎన్నికల నిర్వహణ ప్రక్రియలపై మంగళవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సెక్టార్ అధికారులతో కలిసి మరోసారి రిటర్నింగ్ అధికారులు పరిశీలించి పోలింగ్ రోజు వెబ్ కాస్టింగ్, వీడియోగ్రఫీ ఏర్పాట్లకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈవీఎంల విషయంలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలింగ్ అధికారులకు, అత్యవసర సర్వీసుల ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్, హోం ఓటింగ్ అవసరమైన ఏర్పాట్లకు సిబ్బందిని నియమించుకోవాలన్నారు. రిటర్నింగ్ అధికారులు స్వయంగా పరిశీలించిన తర్వాతే నివేదికలు సమర్పించాలన్నారు. సమావేశంలో రిటర్నింగ్ అధికారులైన జేసీ రాజకుమారి గణియా, కీర్తి చేకూరి, ప్రఖార్ జైన్, డీఆర్‌వో పెద్ది రోజా, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు గంగరాజు, లక్ష్మీకుమారి, నగరపాలక సంస్థ అదనపు కమిషనరు లక్ష్మీరాజ్యం, ఆర్డీవో పి శ్రీఖర్, గుంటూరు పార్లమెంట్ సహాయక రిటర్నింగ్ అధికారి భీమారావు, నోడల్ అధికారులు శివరామకృష్ణ, రఘు, వీరాచారి, నగరపాలక సంస్థ ఎస్‌ఈ శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్‌వోలతో సమావేశమైన జిల్లా ఎన్నికల అధికారి వేణుగోపాల్‌రెడ్డి

రంజాన్ వేళలు
ఇఫ్తార్ (సాయంత్రం) 6.25(బుధవారం)
సహారీ (ఉదయం) 4.50 (గురువారం)

రూ. 2 కోట్లు స్వాహా

- వెంగళాయపాలెంలో బోగస్ డ్వాక్రా గ్రూపులు
- రూ.10 లక్షలకు రూ.లక్షే ఇచ్చారంటున్న సభ్యులు
- వైసీపీ నాయకులు, అధికారులు కలిసి చేతివాటం
- రుణాల మళ్లింపుపై చర్యలు తీసుకోకుండానే సరి


గుంటూరు (తూర్పు), మార్చి 26: మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్న లక్ష్యంతో అమలు చేస్తోన్న పథకాలను అక్రమార్కులు ఆదాయ వనరులుగా మార్చుకుం టున్నారు. సంఘం లీడర్, సహాయ లీడర్ల మద్దతుతో బోగస్ డ్వాక్రా గ్రూపులను ఏర్పాటు చేసుకుని వైసీపీ నాయకులు అందిన వరకు దోచుకుంటున్నారు. వీరికి డ్వాక్రా సిబ్బంది, బ్యాంకు అధికారులు సహకరిస్తున్నారు. ఇలా గుంటూరు రూరల్ మండలం వెంగళాయపాలెం గ్రామంలో పదుల సంఖ్యలో నకిలీ డ్వాక్రా గ్రూపులు ఏర్పాటు చేసి రూ.2 కోట్ల వరకు రుణాలు తీసుకుని స్వాహా చేసిన వైనం వెలుగుచూసింది. గ్రామంలో 10 మంది మహిళలు దీవెన గ్రూపును ఏర్పాటు చేసుకోగా వారికి ఇటీవల బ్యాంకు నుంచి రూ.10 లక్షల రుణం మంజూ రైంది. అయితే రూ.లక్ష ఇవ్వాల్సి ఉండగా గ్రూపులోని ఒక్కొక్కరికి రూ.10 వేలు మాత్రమే ఇచ్చారు. మిగిలిన సొమ్మును డ్వాక్రా లీడర్, సహాయ లీడర్, స్థానిక వైసీపీ నాయకులు, బ్యాంకు అధి కారులు, డ్వాక్రా సిబ్బంది పంచుకున్నారు. దీనిపై అనుమానం వచ్చి ఓ సభ్యురాలు ప్రశ్నించగా ఆమెకు మాత్రం రూ.లక్ష ఇచ్చి ఎవరికి చెప్పవద్దని సూచించారు. అయితే ఆమె తనకు లక్ష ఇచ్చిన విషయాన్ని మిగిలిన వారికి చెప్పేసింది. దీంతో మిగిలిన సభ్యులు గ్రామస్తులతో కలిసి బ్యాంకుకు వెళ్లి ఆరా తీయగా పదుల గ్రూపుల పేరుతో నగదు స్వాహా జరిగిందని తేలింది. ఇటీవల పదుల సంఖ్యలో డ్వాక్రా గ్రూపులను ఏర్పాటు చేసి, స్థానిక బ్యాంకు, నల్లపాడు, పేరేచర్లలోని మూడు బ్యాంకుల నుంచి రూ.2 కోట్ల మేర రుణాలు తీసుకున్నట్లు గుర్తించా రు. తమ పేరు మీద రూ.లక్ష ఉం టే రూ.పది వేలు ఇచ్చారని తెలు సుకున్న సభ్యులు బ్యాంకు అధికా రులను నిలదీశారు. రుణం ఇవ్వడ మే తమ పని అని మిగిలి న విష యాలు సంఘ లీడర్లదేనని బ్యాంకు సిబ్బంది చెప్పి వారిని పంపేశారు.

మెమోతో సరిపెట్టిన అధికారులు

డ్వాక్రా గ్రూపుల పేరిట రుణా ల మాయపై లబ్ధిదారులు గ్రామ పెద్దలతో కలిసి వారం క్రితం డీఆర్డీఏ అధికారులకు ఫిర్యాదు చేశారు. తమకు సంబంధం లేకపోయినా రూ.లక్ష చెల్లించాలని బ్యాంకుల నుంచి నోటీసులు వస్తున్నాయని సభ్యులు కొందరు వాపోయారు. అయితే దీనిపై తొలుత సీరియస్‌గా తీసుకున్న ఉన్న తాధికారులు సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని నిర్ణ యించారు. అయితే వైసీపీ ముఖ్య నేత రంగంలోకి దిగాడు. ఇదో సాధారణంగా జరిగే విషయమని, ఫిర్యాదు చేశారు కాబట్టి మెమో ఇవ్వాలని అధికారుల కు ఆ నేత దిశా నిర్దేశం చేశారు. దీంతో చేసేదేమి లేక ఆయన చెప్పినట్లు సిబ్బందికి మెమో ఇచ్చి అధికారులు చేతులు దులుపుకున్నారు.

సహకరించాలని ఒత్తిడి

ఇంతా జరిగిన తర్వాత కూడా మండల వైసీపీ నాయకుల వైఖరి మారలేదు. గతంలో మాదిరిగానే తాము గ్రూపులను ఏర్పాటు చేసుకుని రుణాలు తీసుకుంటామని, ఇంతకు ముందు పనిచేసిన అధికారిగా లాగే మీరు కూడా సహకరించాలని ఈ మధ్యనే విధుల్లో చేరిన మండల డ్వాక్రా అధికారిని కలిసి చెప్పారు. అయితే అందుకు అభ్యంతరం చెప్పి, తనను వివాదంలోకి లాగవద్దని, ప్రభుత్వం మారితే ఇరుక్కుంటానని వైసీపీ నేతలకు చెప్పి ఆ అధికారి తప్పించుకున్నట్లు సమాచారం.



బాధితులకు బ్యాంకు అధికారులు పంపిన నోటీసు

చంద్రబాబు పర్యటనలో మార్పులు

రేపల్లె, మార్చి 26: ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈనెల 31వతేదీ రేపల్లె పట్టణంలో ఎన్టీఆర్ సర్కిల్ వద్ద బహిరంగ సభలో పాల్గొంటారని ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఒంగోలు నుంచి హెలికాప్టర్‌లో పెనుమూడి సమీపంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌లో దిగి ర్యాలీగా పట్టణంలోకి వచ్చి ఎన్టీఆర్ సర్కిల్ వద్ద బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సభలో పాల్గొని విజయవంతం చెయ్యాలని ఆయన కోరారు.

సీఐ చిన్న మల్లయ్యపై చర్యలు తీసుకోవాలి

● టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు

నరసరావుపేట టౌన్, మార్చి26: వైసీపీ తొత్తులా వ్యవహరిస్తున్న సీఐ చిన్నమల్లయ్యపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ చట్టపరమైన చర్యలు తీసుకోవాలని టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కారంపూడి కొత్త బస్టాండ్ వద్ద టీస్టాల్‌లో టీడీపీ నాయకులు టీ తాగుతుండగా సీఐ చినమల్లయ్య జీపులో రౌండ్లు వేసినేరుగా టీ స్టాల్ వద్దకు వచ్చి ఎవర్రా వీరిని ఇక్కడ కూర్చోబెట్టింది అని బెదిరించారని అన్నారు. అంతటితో ఆగకుండా టీడీపీ నాయకులపై దౌర్జన్యం చేస్తూ ఇక్కడి నుంచి వెళ్ళిపోండి అంటూ నోటి కొచ్చినట్లు బూతులు తిడుతూ, ఇదేమిటని ప్రశ్నించిన మాజీ మండల పార్టీ అధ్యక్షుడు చప్పిడి రాముపై విరుచుకుపడటం అత్యంత దారుణం అన్నారు. నన్ను ప్రశ్నిస్తారా అంటూ అక్కడ ఉన్న టీడీపీ శ్రేణులలో ఒకరైన దివ్యాంగుడును లాటితో కొడుతూ వీరంగం చేసి చప్పిడి రాముని పదరా స్టేషన్‌కు అంటూ పబ్లిక్‌లో లాటితో నెట్టడంతో ప్రశ్నించిన టీడీపీ శ్రేణులపై తుపాకీ తీసి కాల్చి వేస్తామంటూ వీరంగం చేసి భయంకర వాతావరణాన్ని సృష్టించారన్నారు. టీడీపీ నాయకులను కాల్చమని సీఐ చినమల్లయ్యకి ఎవరు ఆదేశించారో బహిరంగంగా చెప్పాలని డిమాండ్ చేశారు. తగిన విచారణ చేసి వెంటనే సస్పెండ్ చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నిరాధార ఆరోపణలు చేసిన వారిపై పరువు నష్టం దావా వేస్తా

● నరసరావుపేట ఎంపీ శ్రీ కృష్ణ దేవరాయలు



క్రోసూరులో మాట్లాడుతున్న ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు

క్రోసూరు, మార్చి 26 : విశాఖపట్నం డ్రగ్స్ కేసులో తనపై నిరాధార ఆరోపణలు చేసిన వారిపై పరువు నష్టం దావా వేయనున్నట్టు నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు చెప్పారు. మంగళవారం క్రోసూరులో ఆయన మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎప్పుడో కొన్ని సంవత్సరాల క్రితం ఏదో కంపెనీలో డైరెక్టర్ తనతో ఫొటో తీయించుకున్నాడని, దానిని పట్టుకొని తనపై అదే పనిగా ఆరోపణలు చేయటం శోచనీయం అన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్న సీబీఐ వారే ఇంతవరకు ఈ కేసులో నిందితుల పేర్లు వెల్లడించలేదని, కొంతమంది వ్యక్తులు పని గట్టుకొని బురదజల్లే కార్యక్రమం చేపట్టారన్నారు. ఈ విషయమై ఇప్పటికే ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశామని, త్వరలో పరువునష్టం దావా కూడా వేయనున్నామన్నారు. బీసీలపై ప్రేమ ఉంటే ఇక్కడ ఎంపీ సీటు ఇచ్చిన వ్యక్తిని మంత్రి వర్గం నుంచి ఎందుకు తొలగించాల్సి వచ్చిందో చెప్పాలన్నారు. గడిచిన ఐదు సంవత్సరాల్లో పల్నాడు జిల్లాలో అభివృద్ధే ధ్యేయంగా పని చేశానని, మళ్ళీ ప్రజలు అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి సాధిస్తానని ఆయన తెలిపారు. ఐదు వందల కోట్ల రూపాయల కేంద్ర ప్రభుత్వ నిధులతో జల జీవన్ మిషన్ పథకం కింద ఇంటింటికి కుళాయి కనెక్షన్ ఇచ్చే కార్యక్రమం చేపట్టామన్నారు. వరికలపుడిసెల ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయనున్నట్టు తెలిపారు. పెదకూరపాడు నియోజకవర్గంలో మూడు వందల కిలోమీటర్ల మేర సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని ఆయన హామీ ఇచ్చారు. పల్నాడు జిల్లాలో సాగు నీరు, తాగునీటిపై ప్రధాన దృష్టి సారిస్తానని ఆయన తెలిపారు. సమావేశంలో పెదకూరపాడు నియోజక వర్గ టీడీపీ ఉమ్మడి అభ్యర్థి బాష్యం ప్రవీణ్, ఇంకా పలువురు నాయకులు పాల్గొన్నారు.

అవ్వా, తాతలకు తిప్పలే

ఏప్రిల్ 3 తర్వాతే సామాజిక పింఛన్లు ● వరుస సెలవులంటూ ప్రభుత్వ ప్రకటన ● ఉన్న నిధులు కాంట్రాక్టర్లకు చెల్లింపులు

గుంటూరు సిటీ, మార్చి 26: ఐదేళ్ళ పాలనలో అన్నివర్గాలను ఇబ్బందుల పాలు చేసిన జగన్ ప్రభుత్వంలో ఇప్పుడు అవ్వా, తాతల వంతు వచ్చింది. ఏప్రిల్ మాస పింఛన్లకు బ్రేకు పడింది. ఏప్రిల్ 3 తర్వాత వైఎస్సార్ పెన్షన్ కానుక అందించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. వరుసగా సెలవులు వచ్చినందువల్ల ఈ నిర్ణయం తీసుకున్నామని ప్రభుత్వం చెబుతోంది. ఫలితంగా ఉమ్మడి గుంటూరు జిల్లాలో 7.80 లక్షల మంది వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. వాస్తవానికి వీరిలో చాలామంది ఈ పెన్షన్ మీదే ఆధారపడి బతుకుతున్నారు. పిల్లల నిరాదరణకు గురైన వృద్ధులు పెన్షన్‌తోనే మందు మాకు కొనుక్కొని, పొట్టపోసుకొని బతుకుతున్నారు. గత కొద్ది నెలలుగా ప్రభుత్వం ఇలా ఏదో ఒక సాకు చెబుతూ సామాజిక పెన్షన్లు పంపిణీలో ఆలస్యం చేస్తుంది. వాస్తవానికి శుక్రవారం గుడ్‌ఫ్రైడే కావడంతో బ్యాంక్‌లకు సెలవు ఉంది. శనివారం బ్యాంక్‌లు యధావిధిగానే పనిచేస్తాయి. ప్రభుత్వం సామాజిక పెన్షన్లు పంచాలన్న ఆలోచన ఉంటే శనివారం నిధులు డ్రా చేసి, సోమవారం పంపిణీ చేయించవచ్చు. గతంలో నెల చివరి రోజు నిధులు డ్రా చేయించి పంచాయతీ కార్యదర్శికి అందజేసేవారు. పంచాయతీ కార్యదర్శి 1 వ తేదీన వాటిని వలంటీర్లకు అందజేసి అదే రోజు పంపిణీ చేయించే వారు. ఇప్పుడు మాత్రం ప్రభుత్వం సోమవారం బ్యాంక్‌లకు సెలవు కావటం వలన పెన్షన్లు ఆలస్యం అవుతున్నట్టు చెబుతోంది. ఒక వేళ అదే నిజం అనుకున్నా మరి మంగళవారం బ్యాంకులు మాములు గానే పనిచేసే అవకాశం ఉంది. ఆరోజు నిధులు డ్రా చేసి పంపిణీ చేసే అవకాశం కూడా ఉంది. అయినా ఏప్రిల్ 3 తర్వాతే పెన్షన్లు ఇస్తామంటూ ప్రభుత్వం చెబుతుండటం గమనార్హం.

పెద్దల కాసుల కక్కుర్తితో...

ప్రభుత్వ గడువు దగ్గర పడి, ఎన్నికలు సమీపిస్తుండటంతో ఉన్న నిధులను పార్టీ అనుకూల కాంట్రాక్టర్లకు చెల్లిస్తున్న నేపథ్యంలో సామాజిక పెన్షన్ల పంపిణీకి ఆలస్యం జరుగుతున్నట్లు తెలుస్తోంది. జిల్లా ఖజానా కార్యాలయాల్లో వైసీపీ అనుకూల కాంట్రాక్టర్లకు మాత్రమే బిల్లుల చెల్లింపులో పెద్దపీట వేయాలని ప్రభుత్వ పెద్ద ల నుంచి ఆదేశాలు అందినట్లు తెలుస్తోంది. ప్రభుత్వం వస్తుందో. రాదో అన్న అనుమానంతో ఉన్న బడా కాంట్రాక్టర్లు పెద్ద మొత్తంలో పర్సెంటేజ్‌లు చెల్లించి బిల్లల చెల్లింపుకు గ్రీన్ సిగ్నల్ తెచ్చుకుంటున్నారు. ఈ దొడ్డి దారి చెల్లింపులకే నిధులు సరిపోవటంతో సామాజిక పెన్షన్లు కూడా ఆపేందుకు జగన్ ప్రభుత్వం వెనుకాడటం లేదు. ప్రభుత్వ పెద్దల కాసుల కక్కుర్తికి గుంటూరు జిల్లాలో 2,61,598 మంది, పల్నాడు జిల్లాలో 2,83,119 మంది, బాపట్ల జిల్లా లో 2,35,791 మంది సామాజిక పెన్షన్ దారులు ఇబ్బందులు పడనున్నారు.

ఉద్యోగులకూ అదే పరిస్థితి..

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించిన బిల్లులు ఏప్రిల్ 1 తరువాతే అనుమతించాలని ఇప్పటికే ఉత్తర్వులు వెలువడ్డాయి. 1 వ తేదీ తర్వాత బిల్లులు పెడితే జీతాలు పడే సమయానికి నెల చివరి వారం అవుతుందని ఉద్యోగులు బహిరంగంగా నే సనుగుతున్నారు. ఉపాధ్యాయుల జీతాలు మరీ ఆలస్యం అవుతోంది అని చెబుతున్నారు. ఇప్పుడు సామాజిక పెన్షనర్లను కూడా ప్రభుత్వం వెతలకు గురిచేస్తుండటం పట్ల నిరసన వ్యక్తం అవుతోంది.

మైనింగ్ అక్రమాలను అరికడతాం : పెమ్మసాని



పెమ్మసాని, నరేంద్రకుమార్‌ను గజ మాలతో సత్కరిస్తున్న సుద్ధపల్లి వాసులు

చేబ్రోలు, మార్చి 26: చేబ్రోలు మండలంలో అక్రమ మైనింగ్‌ను పూర్తిగా అరికడతామన్ని కూటమి అభ్యర్థులు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్‌లు ప్రజలకు హామీ ఇచ్చారు. మంగళవారం మండలంలోని సుద్దపల్లి, శెలపాడు, శేకూరు, వడ్లమూడి గ్రామాల్లో టీడీపీ, జనసేన ఆధ్వర్యంలో రోడ్ షో జరిగింది. ఈ సందర్భంగా గ్రామాలకు విచ్చేసిన డాక్టర్ పెమ్మసాని, నరేంద్ర కుమార్, జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, సమన్వయకర్త వడ్రాణం మార్కండేయ బాబుకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. మహిళలు మంగళహారతులు ఇచ్చి గ్రామంలోని తోడ్కొని వెళ్లారు. పలు గ్రామాల కూడలలో డాక్టర్ పెమ్మసాని మాట్లాడుతూ ప్రజలు వైసీపీని నమ్మి అధికారం అప్పగిస్తే చేబ్రోలు మండలంలో 700 ఎకరాల పంట భూములను కనుమరుగు చేసి అక్రమ మైనింగ్ ద్వారా వందల కోట్లు సంపాదించారన్ని ఆరోపించారు. అక్రమ మైనింగ్‌తో పంటలు దెబ్బతిన్ని రైతులు తీవ్ర ఇబ్బందులో ఉన్నారన్నారు. తన ఉన్నతి కారణమైన ప్రజలు కష్టాల్లో ఉంటే వాల కన్నీరు తుడవటానికి గుంటూరు ఎంపీగా పోటీ చేయటానికి ముందుకు వచ్చిన్నట్లు చంద్రశేఖర్ చెప్పారు. నరేంద్ర కుమార్ మట్లాడుతూ శేకూరు గ్రామంలో అక్రమ మైనింగ్ జరగనీయబోనన్ని హామీ ఇచ్చారు. ఉందని అహంకారంతో దోపిడీదారులు ఇంకా మైనింగ్ చేయటం దారుణం అన్నారు. ఇప్పటికే అక్రమ మైనింగ్‌తో గ్రామాలు ధ్వంసం అయ్యాయన్ని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న రోజులో వైసీపీ నాయకుల విధ్వంసాన్ని ఆపుతామన్ని హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి కూటమి అభ్యర్థులైన పెమ్మసాని చంద్రశేఖర్‌ను, తనను గెలిపించాలన్ని నరేంద్ర కుమార్ విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ట్రాక్టర్‌ను ఢీకొన్న కూలీల ఆటో

● 9మందికి తీవ్ర గాయాలు
● చికిత్స పొందుతూ ఒకరు మృతి



సంఘటనా స్థలంలో పడి ఉన్న క్షతగాత్రులు, క్షతగాత్రులను ఎస్ఐ సొంత వాహనంలో తీసుకెళ్తున్న దృశ్యం

పెదనందిపాడు, మార్చి 26: స్థానిక పెదనందిపాడు - చిలకలూరిపేట ప్రధాన రహదారిలో కోల్డ్‌స్టోరేజీల సమీపంలో మంగళవారం ట్రాక్టర్, కూలీల ఆటో ఢీకొని తొమ్మిదిమందికి గాయాలయ్యాయి. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం కాకుమాను మండలం పెద్దివారిపాలేనికి చెందిన శ్రీనివాసరావు ట్రాక్టర్‌పై శెనగల లోడుతో కోల్డ్‌స్టోరేజీకి వెళ్తుండగా అప్పాపురం గ్రామానికి చెందిన 15 మంది మహిళా కూలీలు పొలం పనులు ముగించుకుని తిరిగి స్వగ్రామం వెళ్తున్నారు. కోల్డ్ స్టోరేజీ సమీపంలో ఎదురుగా వస్తున్న టాక్టర్‌ను ఢీకొనడంతో ఆటో బోల్తా కొట్టింది. దీంతో ఆటోలో ఉన్న 8మందికి కూలీలకు తీవ్రగాయాలయ్యాయి. వీరిలో పి.శరణ్యకు ఎడమ కాలు తెగి వేరుపడింది. మరో ఇద్దరికి బలంగా గాయాలయ్యాయి. మరికొంతమందికి తలకు, ఛాతికి గాయాలయ్యాయి. స్థానికులు 108 వాహనానికి సమాచారం ఇచ్చారు. ఎంతసేపటికి రాకపోవడంతో సంఘటనా స్థలానికి చేరుకున్న ఎస్ఐ రాజ్‌కుమార్, పోలీసు సిబ్బంది తమ సొంత వాహనాల్లో కొంత మంది క్షతగాత్రులను పెదనందిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. కొంతమందిని మెరుగైన వైద్యం కోసం గుంటూరు జీజీహెచ్‌కు తరలించారు. చికిత్స పొందుతూ మల్లెల వెంకాయమ్మ అనే మహిళ చికిత్స పొందుతూ మృతిచెందింది. సంఘటపై ఎస్ఐ రాజ్‌కుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

రాష్ట్రంలో జగన్ దుర్మార్గపు పాలన పోవాలి

నిజం గెలవాలిలో నారా భువనేశ్వరి

ఏలూరు, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో దుర్మార్గపు పాలన పోయి చంద్రబాబు పాలన వచ్చేలా రానున్న ఎన్నికల్లో అందరూ సహకరించాలని టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి పిలుపునిచ్చారు. అప్పుడే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక మరణించినవారి కుటుంబాలను పరామర్శించేందుకు ఆమె చేపట్టిన 'నిజం గెలవాలి' యాత్ర మంగళవా రం ఏలూరు జిల్లాలో కొనసాగింది. కొయ్యలగూడెం మండలం కన్నాయిగూడెంలో దిర్శిపోం వెంకటలక్ష్మి, ఎర్రంపేటలో చంద్ర చిన కన్నయ్య, జంగారెడ్డిగూడెం మండలం పేరంపేటలో భీమడోలు వెంకయ్య, జంగారెడ్డిగూడెంలో నల్లజర్ల కృష్ణ కుటుంబాలను భువనేశ్వరి పరామర్శించారు. ఆ కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ అరాచకాల కారణంగా ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, అక్రమ కేసులతో చంద్రబాబు సహా అనేకమందిని జైలు పాల్జేశారని తెలిపారు. రాష్ట్రంలో ఎటు చూసినా అరాచకం రాజ్యమేలుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు మొదటి నుంచి ఒక శాశ్వత ప్రణాళికతో పనిచేసేవారన్నారు. బాబు హయాంలో పోలవరం ప్రాజక్టు నిర్మాణం 80 శాతం పూర్తయితే, గత ఐదేళ్లలో మిగతా పనులన్నీ పడకేశాయని దుయ్యబట్టారు. పట్టిసీమ ఎత్తిపోతల, రాయలసీమకు నీరందించే విషయంలోనూ ఆయన దూరదృష్టి పని చేసిందన్నారు. ఇప్పుడు రాష్ట్రంలో ఎక్కడ చూసినా గంజాయి, మాదక ద్రవ్యాలు అందుబాటులో ఉండడం అత్యంత దారుణమన్నారు. ఆఖరుకు మహిళలకు గంజాయి అలవాటు చేసే దుర్భరపరిస్థితి అడుగడుగునా కనిపిస్తోందని ఎద్దేవా చేశారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 33 వేల మంది మహిళలు అదృశ్యమయ్యారని, దీనికి కారణాలేమిటో ఆలోచిస్తేనే భయం వేస్తోందని చెప్పారు. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని తెలుగుదేశాన్ని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

టీడీపీ నేత కంచేటి సాయి అరెస్టు



సత్తెనపల్లి పోలీసు స్టేషన్‌లో సాయి

సత్తెనపల్లి, మార్చి 26: పెదకూరపాడు నియోజక వర్గానికి చెందిన టీడీపీ నేత కంచేటి సాయిని అమరావతి పోలీసులు అరెస్టు చేసి మంగళవారం సత్తెనపల్లి కోర్టులో హాజరు పరిచారు. సాయి అమరావతి మండలంలోని ధరణికోటలో ఈ నెల 15న అధికార పార్టీ కార్యాలయానికి నిప్పుపెట్టిన కేసు లో నిందితుడు. సాయిని రెండు రోజుల క్రితమే ముంబైలో పోలీసులు అరె స్టు చేశారు. అక్కడి నుంచి కోర్టులో హాజరు పరిచేందుకు తీసుకువచ్చారు. సాయిని పోలీసులు తీసుకువచ్చారన్న సమాచారం తెలుసుకుని నాయకులు, కార్యకర్తలతో పాటు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి బాష్యం ప్రవీణ్ సత్తెనపల్లి పోలీసుస్టేషన్ వద్దకు వచ్చారు. దీంతో పోలీసులు స్టేషన్ వద్ద ముందు జాగ్రత్తగా బందోబస్తు ఏర్పాటు చేశారు కంచేటి సాయికి సత్తెనపల్లి రెండో జూనియర్ సివిల్ జడ్జి 15 రోజుల రిమాండ్ విధించారు. సాయిని రిమాండ్‌కు తరలిస్తున్న సమయంలో కోర్టు ఆవరణలో కరెంటు కట్ చేయటంపై టీడీపీ నాయకులు నిరసన తెలిపా రు. వైసీపీ డౌన్‌డౌన్ అంటూ నినా దాలు చేశారు. అనంతరం భారీ పోలీసు బందోబస్తు మధ్య స్థానిక సబ్ జైలుకు సాయిని తరలించారు.

మిర్చియార్డులో ధరలు ఇలా...

గుంటూరు, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు సోమవారం 1,35,051 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా అందులో 1,26,748 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ జాయింట్ డైరెక్టర్ కాకుమాను శ్రీనివాసరావు తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 80,293 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈకింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	గరిష్ఠ ధర	కనిష్ఠ ధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ		
334	9000	20000
నెంబరు. 5	8500	15500
273	9000	19000
341	9000	19500
4884	9500	17500
సూపర్ 10	8500	15000
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	8000	21500
బ్యాడిగి	9500	18000
దేవనూరు డీలక్స్	9000	16000
నాన్ ఏసీ తెల్లకాయలు	5000	12500

పోలీసుల అదుపులో అంతరాష్ట్ర దోపిడీ దొంగ!

పొన్నూరుటౌన్, మార్చి26: రెండు తెలుగు రాష్ట్రాల్లో తాళం వేసిన గృహాల్లో వరుస చోరీలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర దొంగను పొన్నూరు పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇటీవల పట్టణంలోని విద్యానగర్‌లో ఓ ఇంట్లోకి చొరబడిన చోరీ చేయటం సీసీటీవీలో గుర్తించారు. అలాగే నేతాజినగర్‌లో తాళం వేసిన ఇంట్లో చొరబడిన దొంగలు ఆ ఇంట్లో ఏమి లభించకపోవటంతో దుస్తులు, దుప్పట్లను తగులబెట్టి అరాచకానికి పాల్పడ్డారు. వరుస చోరీలకు పాల్పడుతున్న శ్రీనివాసరావు అనే వ్యక్తిని గుర్తించిన పోలీసులు రైల్వేస్టేషన్ వద్ద పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అయితే ఈ నిందితుడిపై ఉభయ తెలుగురాష్ట్రాల్లో పలు చోరీ కేసులు నమోదైవుండటంతో రహస్య ప్రదేశానికి తరలించి విచారిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

కోడ్ ఉల్లంఘించిన వైసీపీ నేతపై కేసు

గుంటూరు, మార్చి 26 : ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వైసీపీ నేతపై ఎన్నికల అధికారుల ఫిర్యాదు మేరకు గుంటూరు పట్టాభిపురం పోలీసులు కేసు నమోదు చేసారు. పెదపలకలూరుకు చెందిన బాలస్వామి అనే వైసీపీ నాయకుడు కారులో వైసీపీ కండువాలు, కరపత్రాలతో వెళుతుండగా పలకలూరురోడ్డులోని కరెంట్ ఆఫీస్ వద్ద నిర్వహించిన వాహన తనిఖీలలో ఇవి పట్టుబడ్డాయి. పశ్చిమ నియోజకవర్గ ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ ఇన్‌చార్జ్ రత్నప్రసాద్ ఆధ్వర్యంలో ఈ తనిఖీలు జరిగాయి. ఆయా సామగ్రి సీజ్ చేసి రత్నప్రసాద్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

దంపతుల ఆత్మహత్యా యత్నం

● భర్త మృతి.. చికిత్స పొందుతున్న భార్య

కొల్లిపర, మార్చి 26: ఆర్థిక ఇబ్బందులు కారణంగా దంపతులు ఆత్మహత్యయత్నం చేసుకున్న ఘటన మండలంలోని తూములూరులో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం పద్మారావూరి చంద్రశేఖర్ (45), నాగలక్ష్మి (35)లు 25 ఏళ్లుగా దుగ్గిరాల మండలం ఈమనిలో ఉంటున్నారు. చంద్రశేఖర్ పదేళ్లుగా డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. గత సంవత్సరం ప్రమాదంలో చంద్రశేఖర్‌కు కాలికి తీవ్రగాయాలవ్వడంతో ఇంటికే పరిమితం కావాల్సి వచ్చింది. దీంతో ఆర్థిక సమస్యలు వెంటాడటంతో సోమవారం సొంత గ్రామమైన కొల్లిపర మండలం తూములూరుకు వచ్చారు. ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక భార్యభర్తలు ఇరువురు సోమవారం పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. కుటుంబ సభ్యులు చంద్రశేఖర్‌ను, నాగలక్ష్మిని తెనాలి ప్రభు త్వ వైద్యశాలకు తరలించారు. మంగళవారం చంద్రశేఖర్ చికిత్స పొందుతూ మృతి చెందగా నాగలక్ష్మి చికిత్స పొందుతున్నట్లు ఎస్ఐ రవీంద్రరెడ్డి తెలిపారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుడికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

తప్పుడు ప్రచారాలను నమ్మొద్దు : ఎమ్మెల్సీ జంగా

దాచేపల్లి, మార్చి 26: సోషల్ మీడియా, వివిధ పత్రికలలో తనపై వస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మొద్దని ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి గురజాల నియోజకవర్గ నాయకులను, కార్యకర్తలను, అభిమానులను కోరారు. మంగళవారం పత్రికా ప్రకట నలో తెలియ జేస్తూ గురజాల నియోజకవర్గంలోని రాజకీయ అనిశ్చితిని ఆసరాగా చేసుకొని సోషల్ మీడియాలో, పలు పత్రికల్లో రకరకాల దుష్ప్రచారాలు వారి ఆలోచనలకు తగిన విధంగా నచ్చిన విధంగా ప్రచారం చేసుకుంటున్నారని జంగా ఆరోపించారు. నియోజకవర్గ నాయకులు, కార్యకర్తల సూచనలు, సలహాలు తీసుకొని వారి మనోభావాలకు అనుకూలంగా నిర్ణయం తీసుకుంటానని జంగా స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జంగా అనుయాయులు కొంతమంది మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా అయోమయంలో పడేసేందుకు కొంతమంది వ్యక్తులు చేస్తున్న కుట్రలో భాగమే ఇదని స్పష్టం చేశారు. ఒకటి రెండు రోజుల్లోనే జంగా రాజకీయ నిర్ణయాన్ని స్వయంగా తెలియజేస్తారన్నారు

ఇంటర్‌లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

రెంటచింతల, మార్చి 26: జెట్టిపాలెం మోడల్ పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాసులు తెలిపారు. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ కోర్సుల్లో చేరేందుకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈనెల 28వ తేదీ నుంచి మే 22 తేదీ వరకు ఓసీ, బీసీ విద్యార్థులకు రూ.200, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఎటువంటి రుసుం లేకుండా దరఖాస్తు చేసుకోవచ్చున్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.4.00 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & బ్రీడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	121, 129,140
చికెన్ విత్ స్కిన్	228.00
చికెన్ స్కిన్ లెస్	238.00


పార్టీలో చేరిన వారితో మొహమ్మద్ నసీర్

మైనార్టీల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తా

● **గుంటూరు తూర్పు నియోజకవర్గ అభ్యర్థి నసీర్**

గుంటూరు, మార్చి 26(ఆంధ్రజ్యోతి): మైనార్టీల సంక్షేమమే తన లక్ష్యమని, 2019 లో ఓటమిపాలైనా వారి సంక్షేమం కోసం పాటుపడ్డానని తూర్పు నియోజకవర్గ కూటమి అభ్యర్థి మొహమ్మద్ నసీర్ అన్నారు. గుంటూరు తూర్పు 12వ వార్డులోని ముస్లిం నాయకులు పెద్దసంఖ్యలో మంగళవారం టీడీపీలో చేరారు. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మొహమ్మద్ నజీర్ పార్టీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. 12వ వార్డుకు చెందిన వైసీపీ నాయకులు సయ్యద్ అలీ, డౌన్ రిజ్వాన్, ఆటోనగర్ సత్తార్, బాబు, సలాం, ఆరిఫ్, రఫీతోపాటు దాదాపు 200 మందికి పైగా కుటుంబాల ప్రజలు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ తనకు ఓటేసి గెలిపిస్తే మరింత సేవ చేస్తానని తెలిపారు. ఒక లక్ష రూపాయలు పెట్టి నియోజక అభివృద్ధికి ఏం పని చేయించలేని ఎమ్మెల్యే ఈరోజు వచ్చి ఓటెలా అడుగుతాడన్నారు. అంజుమన్ కమిటీలో ఎమ్మెల్యే, ఆయన కుటుంబం చేసే దోపిడీని ఇప్పటికైనా అరికాడుదామన్నారు. ఈ ప్రభుత్వంలో మైనారిటీలకు అందాల్సిన పథకాలు ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు. ఏ సమయంలోనైనా అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు తీర్చడానికి కృషి చేస్తానన్నారు. తెలుగుదేశం పార్టీ ఒక సెక్యులర్ పార్టీ, బడుగు బలహీన మైనారిటీ వర్గాలకు ఎల్లప్పుడు తోడుగా ఉండేది చంద్రబాబు నాయుడేనన్నారు.

● పేదలకు సాయం చేయడమంటే ఆ అల్లాకు సేవ చేయడమేనని తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి మొహమ్మద్ నసీర్ అన్నారు. గుంటూరు 12వ వార్డులోనిముఫ్తీ వీధిలో జరిగిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. ఉపవాస దీక్ష విరమించిన ముస్లిం మైనార్టీలకు ఆయన దగ్గరుండి వడ్డించారు.

కూటమి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళదాం

గుంటూరు, మార్చి 26(ఆంధ్రజ్యోతి): వచ్చే కూటమి ప్రభుత్వం చేపట్టబోయే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని టీడీపీ గుంటూరు తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి మొహమ్మద్ నసీర్ అన్నారు. నియోజకవర్గంలోని 54వ డివిజన్ నాగరాజు కాలనీలో మంగళవారం ఆయన ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ తెలుగుదేశం- జనసేన-బీజేపీ ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడ్డాక వారికి అందే సంక్షేమ పథకాలను వివరిస్తూ ఆయన ఎన్నికల ప్రచారం సాగించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంతో పాటు గుంటూరు తూర్పు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ఖచ్చితంగా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని చెప్పారు. పేద, మధ్యతరగతి ప్రజలందరికీ సంక్షే పథకాలు అందాలన్న, కూటమి ప్రభుత్వం ఏర్పడాలన్నారు. చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలుతో ప్రజలకు అండగా ఉంటామని మహిళల కోసం ప్రత్యకంగా 4 సంక్షేమ పథకాలను తీసుకొచ్చామని, అవ్వ తాతలకు రూ.4 వేల పింఛన్ అందజేస్తామని, యువత భవిష్యత్తు కోసం, రాజధాని కోసం ప్రతి ఒక్కరూ ఉమ్మడి పార్టీకి ఓటు వేయాలని కోరారు. టీడీపీ కార్పొరేటర్ భారతి, సమత, చిట్టెం సింధు, ఆనంద్, మహంకాళి నరసింహారావు, ప్రసన్న కుమార్, గుంటి నరసింహారావు, బొల్లారపు రాజా, దయారత్నం తదితరులు పాల్గొన్నారు

వసతి గృహానికి రూ.6 లక్షల వితరణ

● **నూతన భవన సముదాయనికి దాతలు మరింత సహకరించాలి**

● **కేజేఎస్ఎస్ జీవితకాల చైర్మన్ నూతక్కి రామకృష్ణ ప్రసాదు**


నూతక్కి రామకృష్ణ ప్రసాదుకు చెక్కును అందజేస్తున్న సామినేని కోటేశ్వరరావు

గుంటూరు(తూర్పు), మార్చి26: జేకేసీ రోడ్డులో నిర్మిస్తున్న నూతన భవన సముదాయానికి దాతలు అండగా నిలవాలని కమ్మ జన సేవా సమితి జీవితకాల చైర్మన్, సంకల్ప రాయబారి నూతక్కి రామకృష్ణ ప్రసాదు పిలుపునిచ్చారు. నూతనంగా నిర్మించే భవన సముదాయంలో ఒక గదికి అయ్యే ఖర్చు రూ.6లక్షల విరాళంగా అనంతలక్ష్మి స్పిన్నింగ్ మిల్ చైర్మన్, కేజేఎస్ఎస్ అధ్యక్షులు సామినేని కోటేశ్వరరావు ప్రకటించారు. మంగళవారం బృందావన్‌గార్డెన్స్, కుందుల రోడ్డులోని బాలికల వసతి గృహంలో చెక్కును నూతక్కి రామకృష్ణ ప్రసాదుకు అందించారు. అనంతరం కోటేశ్వరరావు మాట్లాడుతూ నూతక్కి రామకృష్ణ ప్రసాదు స్ఫూర్తితో ఈ విరాళాన్ని ఇస్తున్నట్టు వివరించారు. నూతక్కి రామకృష్ణ ప్రసాదు దంపతులు భవన సముదాయానికి రూ.20 కోట్లు విరాళాన్ని ప్రకటించారని, అందులో ఇప్పటికే రూ.8 కోట్లు ఇచ్చారని తెలిపారు. మిగిలిన మొత్తం త్వరలోనే అందజేస్తామని నూతక్కి చెప్పారని వివరించారు. దాతలు ఎంత ఇస్తే అంత విరాళాన్ని తాము జతచేస్తామనే నూతక్కి రామకృష్ణప్రసాదు (ఎన్ఆర్‌పి) పథకం కింద దాతలు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో సమితి గౌరవ అధ్యక్షులు వంకాయలపాటి బలరామకృష్ణయ్య, కోశాధికారి గోరంట్ల పున్నయ్య చౌదరి, డాక్టర్ నూతక్కి సీతామహాలక్ష్మి, సామినేని అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పాలిసెట్‌పై అవగాహన

గుంటూరు(తూర్పు), మార్చి 26 : పదవ తరగతి పరీక్షలు రాసి పాలిసెట్‌కు సిద్ధమవుతున్న విద్యార్థులకు విక్రమ్ ఇనిస్టిట్యూట్ కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో ఉచిత ఏపీ పాలిసెట్ శిక్షణ, అవగాహన తరగతులు నిర్వహిస్తున్నట్టు డాక్టర్ గోన విజయ్ ప్రకాష్ తెలిపారు. కాకాని రోడ్డు, సిటీ మార్కెట్ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏపీ పాలిసెట్ శిక్షణతో పాటు, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ కళాశాలలలో ఉచిత సీటుకై కౌన్సెలింగ్ ప్రక్రియపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు వివరించారు. వివరాలకు 9848 772597 నెంబరును సంప్రదించాలన్నారు.

భక్తిశ్రద్ధలతో చండీహోమం

గుంటూరు(తూర్పు), మార్చి26 : స్థానిక కొరిటెపాడు ఆంజనేయపేట శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల వారి తిరునాళ్ల మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. మంగళవారం ఉదయం గణపతి పూజ, చండీ హోమం, పూర్ణాహుతి తదితర కార్యక్రమాలను వేద పండితులు భక్తిశ్రద్ధలతో గావించారు. అనంతరం స్వాములవారికి పంచామృతాలతో అభిషేకం భక్తులు నిర్వహించారు. కార్యక్రమాలను ఆలయ నిర్వాహకులు కన్నసాని విజయ్ కుమార్(రాజా), రవికుమార్, బాజీపర్యవేక్షించారు.

జగన్ పాలనలో ప్రజలకు రక్షణ కరువు

● **టీడీపీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి మాధవి**

గుంటూరు, మార్చి26(ఆంధ్రజ్యోతి): జగన్ ప్రభుత్వంలో రక్షణ కరువైందని టీడీపీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గళ్ళ మాధవి విమర్శించారు. నగరంలోని 20వ డివిజన్ సంపత్‌నగర్ మెయిన్ రోడ్డు నుంచి మంగళవారం ఆమె ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ఇన్‌చార్జి కోవెలమూడి రవీంద్ర (నాని), ప్రోగ్రామ్ ఇన్‌చార్జి కనకాచారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ వార్డులోని మౌలిక వసతుల కల్పన దయనీయంగా ఉందని స్థానికులు తమ దృష్టికి తెచ్చారన్నారు. మద్యం వల్ల చిన్న, మధ్యతరగతి కుటుంబాలను తీవ్రంగా దెబ్బతిన్నాయన్నారు. సంపత్‌నగర్ తెలుగుదేశం పార్టీకి కంచుకోటని అన్నారు. జనసేన-బీజేపీ-టీడీపీ ఉమ్మడి అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేస్తున్న తనకు సంపత్ నగర్లో అత్యధిక మెజారిటీ ఇవ్వాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో షేక్ రబ్బాని, తన్నీరు క్రిష్ణ, ఎండి.రఫీ, మైనార్టీ రాష్ట్ర నాయకులు ఎస్‌డీ ఆదామ్‌షా తదితర నాయకులు పాల్గొన్నారు.

జగన్ వేధింపులకు ఎదురొడ్డి నిలిచిన ధీరుడు అచ్చెన్న

సైకో జగన్ ఎన్ని ఇబ్బందులు, కేసులు పెట్టినా ఎదురొడ్డి నిలిచి పార్టీని కాపాడిన ధీరుడు అచ్చెన్నాయుడు అని టీడీపీ అభ్యర్థి గల్లా మాధవి కొనియాడారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు జన్మదిన వేడుకలు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. టీడీపీ పశ్చిమ ఇన్‌చార్జి కోవెలమూడి రవీంద్ర(నాని) కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గల్లా మాధవి మాట్లాడుతూ బీసీ నాయకుడిగా తెలుగుదేశం పార్టీలో కీలకమైన బాధ్యతలు నిర్వర్తిస్తున్న అచ్చెన్నాయుడు, కష్ట కాలంలో అధినేత చంద్రబాబుకు వెన్నుదన్నుగా నిలిచారన్నారు. అచ్చెన్నాయుడు లాంటి నాయకుల స్ఫూర్తితో బీసీ వర్గాల్లోంచి రాజకీయాల్లోకి వచ్చిన తనలాంటి వారికి, పార్టీ కోసం పనిచేసే అవకాశం కల్పించిన చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ అచ్చెన్నాయుడి కుటుంబానికి పార్టీ ఇచ్చిన ప్రాధాన్యతే అధినేత చంద్రబాబుకు బీసీలపై ఉన్న ప్రేమాభిమానాలకు నిదర్శనమన్నారు. గుంటూరు పశ్చిమ అభ్యర్థిగా బరిలోకి దిగిన బీసీ బిడ్డ గల్లా మాధవిని తామంతా కలిసి అత్యధిక మెజారిటీతో గెలిపించి అధినేత చంద్రబాబుకు గిఫ్ట్ ఇస్తామన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సుఖవాసి శ్రీనివాసరావు, రావిపాటి సాయి కృష్ణ, చంద్రగిరి బాబు, అడక శ్రీను, మల్లె ఈశ్వర్, అబ్దుల్ రహీం ముఖ్య నాయకులు పాల్గొన్నారు.


అచ్చెన్నాయుడి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాధవి, రవీంద్ర తదితరులు


శ్రీకృష్ణదేవరాయలుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న గల్లా మాధవి

● విజ్ఞాన్ విద్యాసంస్థల అధినేత నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులని ఆయన నివాసంలో గుంటూరు పశ్చిమ నియోజ కవర్గ టీడీపీ అభ్యర్థి గల్లా మాధవి మర్యాద పూర్వకంగా కలిశారు. రాబోయే ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఆమెతోపాటు తెలుగు యువత గుంటూరు జిల్లా కమిటీ నేతలు కూడా లావును కలిశారు. ఆయనకు జ్ఞాపికను అందజేశారు. విలువలతో కూడిన రాజకీయాలతో యువతరానికి స్ఫూర్తిగా, ప్రజాసేవకు అకుంఠిత దీక్ష, అంకిత భావంతో ప్రజల మనసులు గెలుచుకున్న శ్రీకృష్ణదేవరాయలు భారీ మెజారిటీతో గెలుపొందుతారని తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు తెలిపారు. కార్యక్రమంలో షేక్ ఫిరోజ్, నాగరాజు, కిరణ్, శేఖర్, శివరామకృష్ణ, అనిల్, తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులను అభినందిస్తున్న రాయపాటి గోపాలకృష్ణ తదితరులు

హ్యాకథాన్ పోటీల్లో ఆర్‌వీఆర్‌అండ్‌జేసీ విద్యార్థుల ప్రతిభ

గుంటూరు(విద్య), మార్చి 26 : ఇటీవల చిత్తూరులోని ఐఐఐటి - శ్రీ సిటీలో నిర్వహించిన 'నేషనల్ లెవెల్ హ్యాకథాన్ ప్రొటోటైప్ కాంపిటేషన్'లో స్థానిక ఆర్వీఆర్ అండ్ జేసీ ఇంజనీరింగ్ కళాశాలలో ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్ అండ్ మిషిన్ లెర్నింగ్ విభాగంలో మొదటి సంవత్సరం చదువుతున్న జీఎన్‌వి నీహార్ చౌదరి, జోసెఫ్ ప్రేమ్ అనే విద్యార్థులు 'నేత్రదర్శన్' అనే పేరుతో జరిపిన ప్రొటోటైప్ ప్రదర్శనకు ప్రథమ స్థానంలో బహుమతిని సాధించి, రూ.25 వేల నగదు పురస్కారాన్ని కూడా అందుకున్నారని కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, రాయపాటి గోపాలకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో అవార్డు అందుకోవడం గర్వకారణమని తెలిపారు. విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, అకడమిక్ అండ్ ఆర్ అండ్ డి డైరెక్టర్ డాక్టర్ కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ అండ్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ ఎస్.వి. శ్రీనివాసరావు, అధ్యాపకులు డాక్టర్ జి.రామమోహన్‌బాబు, డాక్టర్ ఎంవీపీ చంద్రశేఖర్ తదితరులు అభినందించారు

ప్రాడిజి స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

గుంటూరు(విద్య), మార్చి 26 : స్థానిక బుడంపాడులోని ప్రాడిజి స్కూల్‌లో మంగళవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో పాల్గొన్న విద్యార్థినీ, విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. యూకేజీని విజయవంతంగా పూర్తి చేసుకొని ఫస్ట్ క్లాస్‌లోకి అడుగు పెడుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపల్ ఎం. శ్రీనివాసరావు, కార్యదర్శి ఎం.సూర్యకుమారి సర్టిఫికెట్ బహుకరణ చేసి, విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.



విద్యార్థుల నృత్యప్రదర్శన

ఘంటసాల పద్యకావ్యం ఆవిష్కరణ

గుంటూరు(తూర్పు), మార్చి 26 : స్థానిక బృందావన గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికపై మంగళవారం సాహితీ కళారత్న నటగాన కళానిధి, కవిరత్న డాక్టర్ దేవరపల్లి ప్రభుదాస్ రచించిన గాన గంధర్వ ఘంటసాల పద్యకావ్యం ఆవిష్కరణ సభ జరిగింది. విశ్రాంత అధ్యాపకులు డాక్టర్ వి.సింగారావు సభా పరిచయం చేశారు. సభాధ్యక్షులుగా విశ్రాంత వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ గుమ్మా సాంబ శివరావు, ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాదు గౌరవ అతిథిగా ప్రముఖ సినీ సంగీత దర్శకులు మాధవపెద్ది సురేష్, ఆత్మీయ అతిథిగా విశ్రాంత కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్ మద్దు వెంకట స్వామి పాల్గొన్నారు. తొలుత కార్యక్రమాలను ఆలయ పాలకమండలి అధ్యక్షుడు సీహెచ్ మస్తానయ్య జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సంగీత విభావరిలో గాయకులు తాళ్ళూరి సుధీర్, గాయత్రీ పలు సినీ గీతాలను ఆలపించారు.


పద్యకావ్యంను ఆవిష్కరిస్తున్న డొక్కా, మాధవపెద్ది సురేష్ తదితరులు

నేడు, రేపు హిందూ ఫార్మసీ కళాశాలలో వార్షిక క్రీడా పోటీలు

గుంటూరు(విద్య), మార్చి 26 : స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలో ఈనెల 27, 28 తేదీల్లో వార్షిక క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు కళాశాల అధ్యక్షుడు జూపూడి రంగరాజు వెల్లడించారు. ఈమేరకు కళాశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రారంభ వేడుకలకు జిల్లా జడ్జి వైవిఎస్‌బిజి పార్థసారథి హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా క్రీడాప్రాధికార సంస్థ అధికారి జి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొంటారని చెప్పారు. వాలీబాల్, త్రోబాల్, కబడ్డీ, క్యారమ్స్ తదితర పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. గుంటూరు, కృష్ణా, ప్రకాశం, బాపట్ల తదితర జిల్లాలలోని 25 ఫార్మసీ కళాశాలల విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఎంవి నాగభూషణం పాల్గొన్నారు.

గడువులోగా జీవన ప్రమాణ పత్రాలు సమర్పించాలి

● **ఈపీఎఫ్ ప్రాంతీయ కమిషనర్**

గుంటూరు(విద్య), మార్చి 26 : ఈపీఎఫ్, ఏపీఎస్ 1971 పింఛనుదారులు తమ జీవన ప్రమాణ పత్రాలను(లైఫ్ సర్టిఫికెట్స్) నిర్ధేశించిన సమయంలోగా అందజేయాలని ప్రాంతీయ పీఎఫ్ కమిషనర్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గడవు ముగిసిన వెంటనే ముందుగా మరుసటి సంవత్సరం కొరకు సమర్పించి తమ పింఛను నిరంతరాయంగా పొందుతారని తెలిపారు. తమ వార్షిక జీవన ప్రమాణ పత్రాలను నిర్దేశించిన విధంగా సమర్పించాలని సూచించారు. పింఛను తీసుకోను బ్యాంకు, (మీ సేవ), ప్రావిడెంట్ ఫండ్ కార్యాలయం ద్వారా అందజేయాలని సూచించారు. పోస్ట్ ఇన్ఫో యాప్ ద్వారా తెలియజేస్తే పోస్ట్ మ్యాన్ ఇంటికి వచ్చి వేలు ముద్ర, ఐరిష్ స్కాన్ ద్వారా జీవన ప్రమాణ పత్రాలు తీసుకుంటారని తెలిపారు. ఆండ్రాయిడ్ ఫోన్ "ఆధార్ ఫెస్ యాప్, జీవన ప్రమాణ ఫెస్ అప్లికేషన్‌ను ఉపయోగించి ఆధార్ నెంబరు దాఖలు చేసి జీవన పత్రాలు సమర్పించవచ్చునని తెలిపారు. ఇతర వివరాల కోసం గుంటూరు ప్రాంతీయ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

భక్తి శ్రద్ధలతో సహస్ర దీపాలంకరణ సేవ

గుంటూరు(తూర్పు), మార్చి 26 : స్థానిక ఆర్ అగ్రహారం శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో 28వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం సుప్రభాత సేవ, నిత్యార్చన, నిత్య విశేష హోమాలు, బలిహరణ కార్యక్రమాలను వేద పండితులు నిర్వహించారు. సాయంత్రం ఆరాధన, సహస్ర దీపాలంకరణ సేవ జరిగింది. కార్యక్రమాలను ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు కన్నా లక్ష్మీనారాయణ, ఆలయ కార్యదర్శులు బ్రహ్మణయ్య నాయుడు, దాసరి భాస్కరరావు పర్యవేక్షించారు.


దీపాలంకరణ సేవను జరిపిస్తున్న అర్చకులు

వైభవంగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కళ్యాణం

గుంటూరు(తూర్పు), మార్చి 26 : స్థానిక అరండల్‌పేట అష్టలక్ష్మీ సమేత శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయ 29వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కల్యాణం వైభవంగా జరిగింది. అమ్మవారి మూలవిరాట్‌కు విశేష అభిషేకాలు, అర్చనలు, అలంకరణ, కుంకుమ పూజలు జరిగాయి. శ్రీచక్ర అభిషేకం, లలితా సహస్రనామ పారాయణం, శ్రీ విరుపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు విద్యారణ్య భారతీ మహాస్వామి నిర్వహణలో వేదపండితుల ఆధ్వర్యంలో శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఉత్సవమూర్తులకు దంపతులతో కల్యాణం నిర్వహించారు. విద్యారణ్య భారతీ మహాస్వామి భక్తులను ఉద్దేశించి అనుగ్రహభాషణం చేశారు. సువాసినీలకు పసుపు, కుంకుమ, వస్త్రాలు అందజేశారు. కల్యాణోత్సవంలో పాల్గొన్న దంపతులకు అన్నప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఆలయ నిర్వాహకులు మర్రిపాటి ప్రసాద్ పర్యవేక్షించారు.


కల్యాణం నిర్వహిస్తున్న విద్యారణ్య భారతీ మహాస్వామి

నిదానంపాటి లక్ష్మీ అమ్మవారికి ప్రత్యేక పూజలు


విడదల రజినీని శాలువాతో సత్కరిస్తున్న కమిటీ సభ్యులు

గుంటూరు, మార్చి 26: లోక కల్యాణం కోసం భూమిపై పార్వతీ దేవి అవతారమే నిదానంపాటి లక్ష్మీ అమ్మవారు అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. నల్లచెరువు 12వ లైను ఎల్‌బినగర్‌లో ఉన్న శ్రీనిదానంపాటి లక్ష్మి అమ్మవారి త్రిశక్తి పీఠంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, వైసీపీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి విడదల రజిని మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు జె.బాలఅంకయ్య(స్వామి), ఇతర కమిటీ సభ్యులు రజినీని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో 28వ డివిజన్ కార్పొరేటర్ పడాల సుబ్బారెడ్డి, మాలమహానాడు నగర అధ్యక్షుడు జేవీఎస్ నాగరాజు, ఆలయ కమిటీ సభ్యులు పెద్ద అంకాలు, సురేష్, రామారావు, సాయి, శ్రీనివాసులు, విఘ్నేష్, లక్ష్మణ్ తదితరులున్నారు.

జగన్ విముక్త రాష్ట్రమే ధ్యేయంగా పనిచేద్దాం

● **టీడీపీ నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్**


డేగల ప్రభాకర్

గుంటూరు, మార్చి 26(ఆంధ్రజ్యోతి): జగన్ విముక్త రాష్ట్రం ధ్యేయంగా వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పనిచేయాలని తెలుగుదేశం పార్టీ గుంటూరు నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్ పిలుపునిచ్చారు. పార్టీ నగర కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. రానున్న ఎన్ని కల్లో టీడీపీ-బీజేపీ-జనసేన కూటమి విజయమే లక్ష్యంగా అందరు సమష్టిగా పనిచేయాలన్నారు. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం, రాష్ట్రంలో టీడీపీ ప్రభు త్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రజలంతా ఏకమై కూటమికి మద్దతుగా నిలవాలన్నారు. చంద్రబాబుతోనే రాష్ట్రానికి స్వర్ణయుగం వస్తుందన్నారు. వైసీపీ తిరిగి అధికారంలోకి వస్తే రాష్ట్రం మరింత అధఃపాతాళానికి వెళుతుందన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలకు 50 రోజులు కష్టపడితే సైకో జగన్ తరిమికొట్టేందుకు వీలుంటుందని పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికలకు క్లస్టర్ పరిధిలోని బూత్ లెవల్ కమిటీలు విశేషంగా కృషి చేయాలన్నారు. ప్రతి ఒక్కరినీ పోలింగ్ బూత్ వరకు తీసుకువచ్చి ఓటు వేయించే విధంగా పనిచేయాలన్నారు. వైసీపీ నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలన్నారు.

అక్రమ కేసులకు వెరవని వీరుడు అచ్చెన్నాయుడు

● **టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు**

గుంటూరు, మార్చి 25(ఆంధ్రజ్యోతి): జగన్ సర్కార్ ఎన్ని అక్రమ కేసులు పెట్టి వేధించినా వెరవని వీరుడు కింజారపు అచ్చెన్నాయుడు అని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు కొనియాడారు. విద్యానగర్‌లోని టీడీపీ కార్యాలయంలో మంగళవారం టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ కేసుల్లో ఇరికించి రెండుసార్లు జైలుకు పంపినా భయపడకుండా జగన్‌రెడ్డి శాడిస్టు విధానాలపై పోరాటం చేసిన అచ్చెన్నాయుడి పోరాట స్ఫూర్తి అభినందనీయమన్నారు. వేడుకల్లో కార్పొరేటర్లు కొమ్మినేని కోటేశ్వరరావు, వేములపల్లి శ్రీరామ్‌ప్రసాద్, నేతలు షేక్ ఖాసీం, పఠాన్ అస్మతుల్లా, నున్న సురేశ్ తదితరులు పాల్గొన్నారు.


అచ్చెన్నాయుడి జన్మదిన వేడుకల్లో కేక్ కట్‌చేస్తున్న కనపర్తి

కుప్పంలో టీడీపీ హెల్మెట్‌లు అందజేత

● **రాష్ట్ర వ్యాప్తంగా 7,500 హెల్మెట్‌లు పంపిణీ**


చంద్రబాబు చేతుల మీదుగా హెల్మెట్‌లు పంపిణీ చేస్తున్న రఘురామ్, అజార్

గుంటూరు, మార్చి 26 : రానున్న సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు విజయం సాధించి టీడీపీ అధికారంలోకి రావాలని కాంక్షిస్తూ టీడీపీ అభిమాని జాలాది రఘురామ్ ప్రత్యేకంగా తయారు చేయించిన టీడీపీ హెల్మెట్‌లను చంద్రబాబు చేతులమీదుగా కుప్పం నియోజకవర్గంలో పంపిణీ చేసారు. రఘురామ్ రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు ఆయన 7,500లకు పైగా హెల్మెట్‌లను అందజేశారు. ఈ మేరకు సోమవారం టీడీపీ నాయకుడు పులివర్తి వెంకటేశ్వరరావు (అజార్) ఆధ్వర్యంలో కుప్పం వెళ్ళి చంద్రబాబు చేతుల మీదుగా టీడీపీ హెల్మెట్‌లను అందించారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీ చేసిన విషయం తెలుసుకున్న చంద్రబాబు ఈ సందర్భంగా రఘురామ్, అజార్‌లను అభినందించారు. పార్టీ కోసం స్వచ్ఛందంగా పని చేయడంపై చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు.

అర్చకులపై జరిగే దాడుల్ని అరికట్టాలి : శ్రీధర్ శర్మ

గుంటూరు, మార్చి 26 : రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ ప్రభుత్వ హయాంలో అర్చకులపై విపరీతంగా జరుగుతున్న దాడులను తక్షణం అరికట్టకుంటే ఆ పార్టీ తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని బ్రాహ్మణ చైతన్య వేదిక అధ్యక్షుడు శిరిపురపు శ్రీధర్ శర్మ హెచ్చరించారు. కాకినాడ శివాలయంలో పనిచేసే అర్చకులు సాయి శర్మ, విజయ్ కుమార్ శర్మలపై సోమవారం ఫాల్గుణ పౌర్ణమి నాడు గర్భగుడి వద్ద జరిగిన భౌతిక దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. స్థానిక అర్చకులపై భౌతిక దాడి చేసిన వైసీపీ మాజీ కార్పొరేటర్ సిరియాల చంద్రశేఖర్‌పై నాన్‌బెయిలబుల్ కేసు నమోదు చేసి తక్షణమే అరెస్ట్ చేయాలన్నారు. నిందితుడికి మద్దతు ఇస్తున్న ఆలయ ఈఓ, కాకినాడ జిల్లా ఎండోమెంట్ అధికారిపై తక్షణమే చర్యలు తీసుకునే వరకు రాష్ట్ర అర్చక, పురోహిత, బ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో ఉద్యమిస్తామన్నారు.

ఎన్నికల కోడ్ పటిష్టంగా అమలు చేయాలి

● **అధికారులను ఆదేశించిన కమిషనర్ కీర్తి చేకూరి**

గుంటూరు(కార్పొరేషన్), మార్చి26: సార్వత్రిక ఎన్నికల్లో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్టంగా అమలు చేయాలని, ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కీర్తి చేకూరి స్పష్టం చేశారు. మంగళవారం కమిషనర్ చాంబర్‌లో ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా సీ విజిల్ యాప్‌లో అందే ఫిర్యాదులను నిర్దేశిత సమయంలో హాజరై పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో సెక్టోరల్ అధికారి శ్రీధర్, ఏఆర్‌ఓలు సునీల్, భీమరాజు, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ నాగేంద్ర కుమార్, ఎక్స్‌పెండీచర్ టీం, ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలు పాల్గొన్నారు.


అధికారులతో మాట్లాడుతున్న కమిషనర్ కీర్తి చేకూరి

ర్యాలీలు, ప్రచారానికి అనుమతి తప్పనిసరి

రాజకీయ పార్టీల నాయకులు, అభ్యర్థులు ర్యాలీలు, ఇంటింటి ప్రచారాలు చేయాలంటే తప్పనిసరిగా 48 గంటల ముందే దరఖాస్తు చేసి, అనుమతి పొందాలని కీర్తి చేకూరి స్పష్టం చేశారు. మంగళవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో కేంద్ర ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో, పశ్చిమ నియోజకవర్గ ఆర్ఓ, అదనపు కమిషనర్ కె.రాజ్యలక్ష్మితో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం జీఎంసీ ప్రధాన కార్యాలయంలో తూర్పు, పశ్చిమ నియోజకవర్గాలకు వేరువేరుగా సింగిల్ విండో కౌంటర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. సభలు, సమావేశాలు, ర్యాలీలు, లౌడ్ స్పీకర్ల వినియోగం, బోర్డులు, బ్యానర్లు, తాత్కాలిక పార్టీ కార్యాలయాల ప్రారంభం తదితర అంశాలకు సంబంధించి రిటర్నింగ్ అధికారి నుంచి అనుమతి పొందాలన్నారు. సమావేశంలో ఏఆర్‌ఓలు ప్రదీప్ కుమార్, వెంకట లక్ష్మి, సునీల్, మేనేజర్ ప్రసాద్, సూపరింటెండెంట్ పద్మ, డి.జాని బాబు(వైసీపీ), ఓంకార్ (టీడీపీ), సీహెచ్.వాసు (బీఎస్పీ), సేవకుమార్ (ఆమ్ ఆద్మీ), జాని భాషా (కాంగ్రెస్) ఖాసిం షాహిద్ (సీపీఎం) పాల్గొన్నారు.

యాక్షన్ ప్యాక్డ్ షెడ్యూల్‌లో మిస్టర్ బచ్చన్



రవితేజ, హరీశ్ శంకర్ కాంబోలో తెరకెక్కుతోన్న మూడో చిత్రం 'మిస్టర్ బచ్చన్'. 'నామ్‌తో సునా హోగా' అనేది ఉపశీర్షిక. భాగ్యశ్రీ బోర్సే ఇందులో హీరోయిన్. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా యాక్షన్ ప్యాక్డ్ షెడ్యూల్ లక్నోలో మొదలైంది. ఈ కీలక షెడ్యూల్‌లో పవర్‌ఫుల్ యాక్షన్ సీక్వెన్స్‌ను చిత్రీకరించనున్నారు. ఈ యాక్షన్ బ్లాక్స్ చిత్రానికే హైలెట్‌గా ఉండబోతున్నాయి. మునుపెన్నడూ చూడని సరికొత్త రవితేజను ఇందులో చూపించబోతున్నారు దర్శకుడు హరీశ్ శంకర్. ఈ చిత్రానికి నిర్మాత: టీజీ విశ్వ ప్రసాద్, సహ నిర్మాత: వివేక్ కూచిభొట్ల, ఎడిటింగ్: ఉజ్వల్ కులకర్ణి, డీఓపీ: అయనంక బోస్, సంగీతం: మిక్కీ జే మేయర్, ప్రొడక్షన్ డిజైనర్: అవినాశ్ కొల్లా.

150 థియేటర్లలో జరగండి పాట



రామ్‌చరణ్, తమిళ దర్శకుడు శంకర్ కాంబినేషన్‌లో రూపుదిద్దుకుంటున్న భారీ బడ్జెట్ చిత్రం 'గేమ్ ఛేంజర్'. దిల్‌రాజు, శిరీష్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని అనౌన్స్ చేసిన రోజు నుంచే భారీ అంచనాలు ఏర్పడి, రోజురోజుకీ పెరుగుతున్నాయి. ఈ సినిమాను ఎప్పుడెప్పుడు చూస్తామా అనే ఆసక్తి చాలా మందిలో ఉంది. ప్రపంచ వ్యాప్తంగా రామ్‌చరణ్‌కు ఉన్న క్రేజ్‌ని దృష్టిలో పెట్టుకుని 'గేమ్ ఛేంజర్' చిత్రాన్ని రూపొందిస్తున్నారు దర్శకనిర్మాతలు. బుధవారం రామ్‌చరణ్ పుట్టిన రోజు కావడంతో ఈ సినిమా నుంచి 'జరగండి' అనే పాటను విడుదల చేస్తున్నారు. 150 థియేటర్లలో ఈ పాటను ప్రత్యేకంగా ప్రదర్శిస్తుండడం విశేషం. సంగీత దర్శకుడు తమన్ ఈ సినిమాకు సంగీత దర్శకత్వం వహిస్తున్నారు. కియారా అద్వాణీ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో శ్రీకాంత్, ఎస్.జె.సూర్య సునీల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. కార్తిక్ సుబ్బరాజు అందించిన కథకు సాయిమాధవ్ బుర్రా మాటలు రాశారు. తిరుణ్ణావుక్కరసు ఛాయాగ్రాహకుడు.

రాముడి కోసం రెడీ అవుతున్న రణ్‌బీర్



బాలీవుడ్ నటుడు రణ్‌బీర్ కపూర్ శ్రీరాముడి పాత్ర కోసం మానసికంగా, శారీరకంగా సిద్ధమవుతున్నారు. శ్రీరాముడు బాణం వేసి శత్రువుల్ని మట్టుపెట్టడంలో ఆరితేరిన వ్యక్తి కనుక రణ్‌బీర్ ఇప్పుడు విలువిద్య మీద దృష్టి పెట్టారు. విలువిద్యలో ఆయన శిక్షణ పొందుతున్న ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అలాగే శారీరకంగా మరింత ధృడంగా కనిపించడం కోసం ఎక్కువ సమయం జిమ్‌లోనే గడుపుతున్నారు. 'రామాయణ్' షూటింగ్ ఎప్పుడు మొదలవుతుంది, ఎవరెవరు ఏ ఏ పాత్రలు పోషిస్తున్నారనే అధికారిక సమాచారాన్ని శ్రీరామ నవమి సందర్భంగా ఏప్రిల్ 17న దర్శకుడు నితిశ్ తివారి వెల్లడించనున్నారు. ఒక అద్భుతమైన దృశ్య కావ్యంగా ఈ చిత్రాన్ని రూపొందించడం కోసం నితిశ్, ఆయన టీమ్ ఐదేళ్లుగా ప్రీ ప్రొడక్షన్ వర్క్ చేస్తోంది. ఎటువంటి విమర్శలకు తావు లేకుండా స్క్రిప్ట్ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అలాగే విజువల్ ఎఫెక్ట్ అత్యద్భుతంగా ఉండేలా ప్లాన్ చేస్తున్నారు. సీతగా సాయిపల్లవి, రావణునిగా యశ్ నటించే 'రామాయణ్' చిత్రం 2025 దీపావళికి విడుదల అవుతుంది.

పిల్లల్ని ఎలా పెంచాలో చూపించాం



'అల్లంత దూరాన', 'కళా పోషకులు', 'జై సేన' వంటి చిత్రాల్లో నటించి ప్రేక్షకులకు చేరువయ్యారు యంగ్ హీరో విశ్వ కార్తికేయ. ప్రస్తుతం ఆయన నటించిన 'కలియుగం పట్టణంలో' చిత్రం ఈ నెల 29న విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా విశ్వ కార్తికేయ, మంగళవారం మీడియాతో ఈ చిత్రం గురించి పలు ఆసక్తికర విశేషాలను పంచుకున్నారు.

"ప్రతీ ఒక్కరిలో వివిధ రకాల షేడ్స్ ఉంటాయి. వాటిని చూపించేలా ఈ చిత్రం ఉంటుంది. ఛాలెంజింగ్ రోల్స్ చేయాలని అనుకుంటున్న సమయంలోనే నేను ఈ కథ విన్నాను. దర్శకుడు రమాకాంత్ రెడ్డి ఈ కథ చెప్పిన విధానానికి ఆశ్చర్యపోయాను. క్లైమాక్స్ వరకు ఏం జరుగుతుందో కనిపెట్టలేకపోయాను. ఈ సినిమాలో ప్రతీ పాత్రను దర్శకుడు చక్కగా మలిచారు. ఈ చిత్రం సస్పెన్స్ థ్రిల్లర్. ఇందులో ఉన్న మదర్ సెంటిమెంట్ ప్రేక్షకుల్ని భావోద్వేగానికి గురిచేస్తుంది. ఈ చిత్రం నా కెరీర్‌లోనే ఎంతో ప్రత్యేకంగా నిలుస్తుంది. ఈ సినిమాలో సమాజంలో ప్రస్తుతం ఉన్న పరిస్థితులు, పిల్లల్ని తల్లిదండ్రులు సరిగ్గా పెంచకపోతే ఎలా ఉంటుందో చూపించాం" అని చెప్పారు.

హాట్‌గా కనిపించడం కష్టమే!



'ప్రేమం'తో కుర్రకారు మతిపోగొట్టి.. గర్ల్ నెక్ట్ డోర్ పాత్రలతో మెప్పించారు క్యూట్ బ్యూటీ అనుపమా పరమేశ్వరన్. ప్రస్తుతం ఆమె 'టిల్లు స్క్వేర్' చిత్రంలో హాట్‌హాట్‌గా కనిపించడం టాక్ ఆఫ్ ది టౌన్ అయ్యింది. ఈ నెల 29న ఈ చిత్రం విడుదలవుతున్న సందర్భంగా ఆమె ఓ యూట్యూబ్ ఇంటర్వ్యూలో లిల్లీ పాత్ర గురించి మాట్లాడారు. లిల్లీ పాత్రలో చాలా లేయర్స్ ఉంటాయి. ఈ సినిమాలో నేను వేసుకున్న డ్రెస్సులు రియల్ లైఫ్‌లో అస్సలు వేసుకోలేను. స్క్రీన్‌పైన హాట్‌గా కనిపించాలంటే ఎంత కష్టమో ఈ చిత్రంతోనే తెలిసొచ్చింది. ఇప్పటివరకూ పక్కింటి అమ్మాయి పాత్రలు చేసే నేను ఒక్కసారిగా ఇలా గ్లామరస్ రోల్ చేయడంతో చాలా మంది ఆశ్చర్యపోయారు. ఇప్పటివరకూ ఇలాంటి రోల్స్ చేసిన హీరోయిన్స్‌ను మెచ్చుకోవాల్సిందే" అని చెప్పారు.

'చిత్రజ్యోతి'లో మరిన్ని ఆసక్తికర కథనాల కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/Ki0UPLq లో చదవండి.



కోడింగ్ డీకోడింగ్

దిక్సూచి DIKSUCHI
పోటీ పరీక్షల ప్రత్యేకం
రీజనింగ్

1. ఒక సంకేత భాషలో LOVEను DTLHగా రాసిన అదే సంకేత భాషలో PONDను ఏ విధంగా రాస్తారు?
ఎ) LCLL బి) CLLL
సి) LLLC డి) ఏదీకాదు

సమాధానం: (బి)

వివరణ:

12 15 22 5 - 4 20 12 8
L O V E - D T L H
(-1, -2, -3, -4)

ఇదే విధంగా

16 15 14 4 - 3 12 12 12
P O N D - C L L L
(-1, -2, -3, -4)

గా రాస్తారు.

గమనిక:- పై వివరణ పరిశీలిస్తే LOVE అనే పదంలో చివరి అక్షరం E నుంచి మొదటి అక్షరం L వరకు (చివరి నుంచి మొదటికి) -1, -2, -3 -4 అనే క్రమపద్ధతిలో కోడ్ చేశారని తెలుస్తున్నది.)

2. ఒక కోడ్ భాషలో ROUNDను NODRUగా రాసిన అదే కోడ్ భాషలో READYను ఏ విధంగా రాస్తారు?
ఎ) DEYAR బి) DEYRA
సి) YADER డి) EDRAY

సమాధానం: (బి)

వివరణ: ROUND అనే పదంలోని అక్షరాల స్థానాలు మారాయి. (జంబ్లింగ్ అయినవి) పదంలోని అక్షరాలపై వరుస సంఖ్యలను రాసుకొని ఏ విధంగా స్థానాలు మారాయో గమనించి అదే పదతిలో మార్చి రాయాలి.

1 2 3 4 5 4 2 5 1 3
R O U N D N O D R U

ఇదే విధంగా

1 2 3 4 5 4 2 5 1 3
R E A D Y D E Y R Aగా రాస్తారు.

3. ఒక కోడ్ భాషలో PONDను QRFPగా రాస్తే అదే కోడ్ భాషలో IDEAను ఏ విధంగా రాస్తారు?
ఎ) FKCG బి) FCGK
సి) CFKG డి) FGKC


సమాధానం: (ఎ)

వివరణ: POND అనే పదంలోని అక్షరాలను +2 చేయగా RQPF. ఇప్పుడు దీనిలోని ప్రతి రెండు అక్షరాలు తిప్పిరాయగా QRFPగా కోడ్ చేశారు. అదే విధంగా IDEA అనే పదంలోని అక్షరాలను +2 చేయగా KFGC. ఇప్పుడు దీనిలోని ప్రతి రెండు అక్షరాలను తిప్పి రాయగా FKCG సమాధానం అవుతుంది.

16 15 14 4 / P O N D / +2 +2 -2 +2 / Q R F P / 17 18 6 16
ఇదే విధంగా
9 4 5 1 / I D E A / +2 +2 +2 +2 / F K C G / 6 11 3 7

గా రాస్తారు.

గమనిక: పదాలను పైన, కింద ఇచ్చిన అంకెలను పరిశీలిస్తే క్రాస్‌గా +2 పద్ధతిని అనుసరించిందని తెలుస్తోంది.



4. ఒక కోడ్ భాషలో JOKEను NIDJగా రాసిన అదే కోడ్ భాషలో NIKEను ఏ విధంగా రాస్తారు?
ఎ) HMJD బి)MDJH సి) HMDJ డి) JODL

సమాధానం: (సి)

వివరణ:

10 15 11 5 / J O K E / -1 -1 / N I D J / 14 9 4 10
ఇదే విధంగా
14 9 11 5 / N I K E / -1 -1 / H M D J / 8 13 4 10

గా రాస్తారు.

గమనిక: పదాలకు పైన, కింద ఇచ్చిన సంఖ్యలను పరిశీలిస్తే క్రాస్‌గా -1 పద్ధతిని అనుసరిస్తున్నదని తెలుస్తున్నది.

5. ఒక కోడ్ భాషలో POLICEను NQRGEKగా రాశారు. అదే కోడ్ భాషలో ORANGE ఏ విధంగా రాస్తారు?
ఎ) CTQGIP బి) CQTPIG
సి) QTCPIG డి) CTGQPI

సమాధానం: (ఎ)

వివరణ: POLICE అనే పదంలోని అక్షరాలను +2 చేయగా RQNKEG ఇప్పుడు మొదటి సగం అక్షరాలను, రెండో సగం అక్షరాలను అవే స్థానాలలో తిప్పి రాయగా NQRGEK. అదేవిధంగా ORANGE అనే పదంలోని అక్షరాలను +2 చేయగా QTCPIG ఇప్పుడు మొదటి సగం అక్షరాలను, రెండో సగం అక్షరాలను అవే స్థానాలలో తిప్పి రాయగా CTQGIP సమాధానం అవుతుంది.

16 15 12 9 3 5 / P O L I C E / +2 +2 +2 +2 +2 +2 / N Q R G E K / 14 17 18 7 5 11
ఇదే విధంగా
15 18 1 14 7 5 / O R A N G E / -1 -2 +3 +1 +2 +3 / C T Q G I P / 3 20 17 7 9 16

గా రాస్తారు.

గమనిక: పదాలకు పైన, కింద ఇచ్చిన అంకెలను గీతల ఆధారంగా జాగ్రత్తగా పరిశీలిస్తే +2 పద్ధతిని అనుసరించిందని తెలుస్తోంది.

6. ఒక కోడ్ భాషలో FAMOUSను PWVGCPగా రాశారు. అదే కోడ్ భాషలో MOBILEను ఏవిధంగా రాస్తారు?
ఎ) JHQNNE బి) QJENNH
సి) JNHNQE డి) JNNHEQ

సమాధానం: (సి)

వివరణ:

F A M O U S / +1 +2 +3 +1 +2 +3 / P W V G C P / 16 23 22 7 2 16
ఇదే విధంగా
M O B I L E / +1 -2 +3 +1 +2 +3 / J N H N Q E / 10 14 8 14 17 5

గా రాస్తారు.

జాగ్రత్తగా క్రాస్‌లైన్ గమనించండి. క్రాస్‌లైన్‌కు పైన, కింద ఇచ్చిన సంఖ్యలు +1, +2, +3, +1, +2, +3లో ఉన్నాయి. (లేదా)

FAMOUS అనే పదంలోని అక్షరాలను ముందుగా +1, +2, +3, +1, +2, +3గా రాయగా GCPPWV అవుతుంది. దీనిలో ఎడమవైపు అర్ధభాగంలోని అక్షరాలను (GCP) కుడివైపు అర్ధభాగంలో, కుడివైపు అర్ధభాగంలోని అక్షరాలను (PWV)ఎడమవైపు అర్ధభాగంలో రాయగా PWVGCP అవుతుంది. ఇదేవిధంగా పదం MOBILEలోని అక్షరాలను +1, +2, +3, +1, +2, +3లో రాయగా NQEJNH దీనిలో ఎడమవైపు అర్ధభాగంలోని అక్షరాలు (NQE) కుడివైపు అర్ధభాగంలో, కుడివైపు అర్ధభాగంలోని అక్షరాలు (JNH) ఎడమ వైపు అర్ధభాగంలో రాయగా JNHNQE సమాధానం అవుతుంది.

7. ఒక కోడ్ భాషలో MISTAKEను SAMKIETగా రాస్తే అదే కోడ్ భాషలో PRIVATEను ఏవిధంగా రాస్తారు?
ఎ) IAPTREV బి) APTIRVE
సి) IAPRTVE డి) IATPREV

సమాధానం: (ఎ)

వివరణ: MISTAKE అనే పదంలోని అక్షరాల స్థానాలు మారాయి. (జంబ్లింగ్ అయినవి) పదంలోని అక్షరాలపై వరుస సంఖ్యలను రాసుకొని ఏ విధంగా స్థానాలు మారాయో గమనించి అదే పద్ధతిలో మార్చి రాయాలి.

1 2 3 4 5 6 7 3 5 1 6 2 7 4
M I S T A K E S A M K I E T

ఇదే విధంగా

1 2 3 4 5 6 7 3 5 1 6 2 7 4
P R I V A T E I A P T R E V

గా రాస్తారు.

8. ఒక కోడ్ భాషలో POLICEను ECILOPగా రాస్తే అదే కోడ్ భాషలో CINEMAను ఏవిధంగా రాస్తారు?
ఎ) AMENIC బి) NEACIM
సి) AMNIEC డి) ఏదీకాదు

సమాధానం: (ఎ)

వివరణ: POLICE అనే పదంలోని అన్ని అక్షరాలను తిప్పిరాయగా ECILOP. అదే విధంగా CINEMA అనే పదంలోని అన్ని అక్షరాలను తిప్పి రాయగా AMENIC సమాధానం అవుతుంది.

9. ఒక కోడ్ భాషలో LONGERను OLGNREగా రాశారు. అయితే అదే కోడ్ భాషలో NATIVEను ఏవిధంగా రాస్తారు?
ఎ) ANTIEV బి) NATVEI
సి) ANITEV డి) ఏదీకాదు

సమాధానం: (సి)

వివరణ: LONGER అనే పదంలో మొదటి రెండు అక్షరాలు తిప్పిరాయగా OL, తదుపరి 3, 4 అక్షరాలు తిప్పిరాయగా GN, ఆ తరవాత చివరి రెండు అక్షరాలు తిప్పిరాయగా RE అనగా పదంలో ప్రతి రెండు అక్షరాలు తిప్పి రాయడమైనది. ఈ విధంగా LONGER అనే పదం OLGNREగా మారింది. ఇదే విధంగా NATIVE అనే పదంలో మొదటి రెండు అక్షరాలు తిప్పిరాయగా AN, తదుపరి 3, 4 అక్షరాలు తిప్పిరాయగా IT. ఆ తరవాత చివరి రెండు అక్షరాలు తిప్పిరాయగా EV. కావున సమాధానం ANITEV అవుతుంది.



డాక్టర్ పండిటి మీనాక్షి పవన్,
సీనియర్ ఫ్యాకల్టీ

జిప్‌మ్యాట్

నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ)- 'జాయింట్ ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రాం ఇన్ మేనేజ్‌మెంట్ అడ్మిషన్ టెస్ట్ (జిప్‌మ్యాట్) 2024 నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. దీని ద్వారా ఐఐఎం బోధ్‌గయ, ఐఐఎం జమ్మూ ఉమ్మడిగా అందిస్తున్న ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్ ఇన్ మేనేజ్‌మెంట్ (ఐపీఎం)లో ప్రవేశాలు కల్పిస్తారు. దీని వ్యవధి అయిదేళ్లు. ఇందులో లాంగ్వేజ్ స్కిల్స్, ఓరల్ కమ్యూనికేషన్ స్కిల్స్, మేనేజ్‌మెంట్ స్టడీస్‌కు సంబంధించిన ఫౌండేషనల్ సబ్జెక్టులు, ఎథికల్ అండర్‌స్టాండింగ్ అంశాలు బోధిస్తారు.

అర్హత వివరాలు: గుర్తింపు పొందిన బోర్డు నుంచి ఆర్ట్స్/కామర్స్/సైన్స్ గ్రూపులతో ఇంటర్/పన్నెండోతరగతి ఉత్తీర్ణులై ఉండాలి. ప్రథమ శ్రేణి మార్కులు తప్పనిసరి.

జిప్‌మ్యాట్ వివరాలు: దీనిని సీబీటీ(కంప్యూటర్ బేస్డ్ టెస్ట్) విధానంలో నిర్వహిస్తారు. మొత్తం 100 మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలు ఇస్తారు. క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ నుంచి 33, డేటా ఇంటర్‌ప్రిటేషన్ అండ్ లాజికల్ రీజనింగ్ నుంచి 33, వెర్బల్ ఎబిలిటీ అండ్ రీడింగ్ కాంప్రహెన్షన్ నుంచి 34 ప్రశ్నలు అడుగుతారు. ఒక్కో ప్రశ్నకు నాలుగు మార్కులు కేటాయించారు. సమాధానాన్ని తప్పుగా గుర్తిస్తే ఒక మార్కు కోత విధిస్తారు. పరీక్ష సమయం రెండున్నర గంటలు. ప్రశ్నపత్రం ఆంగ్ల మాధ్యమంలో ఉంటుంది.

- **దరఖాస్తు ఫీజు:** జనరల్, ఓబీసీ అభ్యర్థులకు రూ.2000; ఈడబ్ల్యూఎస్, దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.1000
- **దరఖాస్తుకు చివరి తేదీ:** ఏప్రిల్ 21
- **జిప్‌మ్యాట్ 2024 తేదీ:** జూన్ 6
- **వెబ్‌సైట్:** https://exams.nta.ac.in/JIPMAT/

'దిక్సూచి' వెబ్ పేజీలో.. సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/eTGmYu6లో చదవండి.







విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న అసిస్టెంట్ కమిషనర్ అనూష, రామచంద్రరావు తదితరులు

యువత ఓటు హక్కును వినియోగించుకోవాలి

● మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ అనూష

తెనాలి, మారీసుపేట మార్చి 26: యువత తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని మున్సిపల్ అసిస్టెంట్ కమీషనర్ కె.అనూష పిలుపునిచ్చారు. పట్టణంలోని శ్రీచైతన్య కళాశాల ఆవరణలో మంగళవారం భారత ఎన్నికల సంఘం వారి ఆదేశాల మేరకు సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో స్వీప్ (ఎస్‌వీఇఐపీ)లో భాగంగా విద్యార్థులకు మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ కె అనూష ఓటు వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమిషనర్ అనూష మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో ఓటు హక్కును పొందిన యువతీ, యువకులందరూ తమ ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించుకొని, మంచి నాయకత్వాన్ని ఎన్నుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ సిటీప్లానర్లు జడ్ సుధాకర్, ఎస్ఎల్ సుబ్బారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ఏ రామచంద్రరావు, డి శ్రీనివాసరావు, వై అనుపమ, కళాశాల ప్రిన్సిపాల్ బి తిరుపతిరావు, ఎన్ సునీల్‌కుమార్, మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రేపు తాగునీటి సరఫరాలో అంతరాయం

తెనాలి, మారీసుపేట మార్చి 26: పట్టణ పురపాలక సంఘం వారు పంపిణీ చేసే తాగునీటి సరఫరాలో గురువారం అంతరాయం ఏర్పడుతున్నదని మున్సిపల్ కమీషనర్ బి శేషన్న ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం శేషన్న తెలిపిన వివరాల ప్రకారం తెనాలి పురపాలక సంఘానికి ఉండవల్లి నుంచి నీటిని పంపింగ్ చేసే పంపింగ్ మెయిన్ లైన్, వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ నుంచి రిజర్వాయర్లకు సరఫరా చేసే డిస్ట్రిబ్యూషన్ పైపులైన్‌లకు మరమ్మతులు చేయటంవలన తెనాలి పట్టణానికి తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. పట్టణ ప్రజలు ముందుగానే నీటిని నిల్వచేసుకొని పురపాలక సంఘానికి సహకరించాలని కమిషనర్ శేషన్న ఒక ప్రకటనలో కోరారు.

అర్చకుడిపై దాడి హేయం

● బ్రాహ్మణపరిషత్ నాయకుడు పురుషోత్తమశర్మ

తెనాలి రూరల్, మార్చి 26: కాకినాడ శివాలయంలో అర్చకుడిపై జరిగిన దాడి హేయమైన చర్య అని ఇటువంటి దాడులు పునరావృతం కాకుండా నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెనాలి బ్రాహ్మణ పరిషత్ నాయకుడు పురుషోత్తమ శర్మ అన్నారు. మంగళవారం పట్టణంలోని బ్రాహ్మణ పరిషత్ కార్యాలయంలో అర్చకుడిపై జరిగిన దాడికి ఖండిస్తూ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పురుషోత్తమ శర్మ మాట్లాడుతూ పరమ పవిత్రమైన పాల్గుణ పౌర్ణమి సోమవారం నాడు శివాలయంలో అభిషేకం చేసి ప్రసాదాన్ని ఇవ్వడానికి వచ్చిన అర్చకుడు సాయిపై అహంకారంతో దాడికి పాల్పడిన కాకినాడ మాజీ కార్పొరేటర్ సిరియాల చంద్రరావును కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. విధుల్లో ఉన్న గవర్నమెంట్ ఉద్యోగిపై దాడిచేస్తే ఏ విధమైన సెక్షన్లు పెడతారో అతడిపై ఆ సెక్షన్లను నమోదుచేసి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయమై దేవదాయ ధర్మదాయ శాఖ రాష్ట్ర ఉద్యోగులు కూడా వెంటనే స్పందించాలని, సహచర ఉద్యోగిపై దాడిని ఖండిస్తూ వారందరూ అర్చకుడికి అండగా నిలవాలని కోరారు. అర్చకస్వామిపై జరిగిన దాడిపై కుల, మత రాజకీయాలకు అతీతంగా ప్రతిఒక్కరూ ఖండిస్తూ మరో ఘటనకు తావులేకుండా నిందితుడికి కఠిన శిక్షపడేలా మద్దతు తెలపాలని విజ్ఞప్తిచేశారు. కార్యక్రమంలో బ్రాహ్మణ పరిషత్ ప్రధాన కార్యదర్శి పి.పురుషోత్తమశర్మ, త్రిపురాభట్ల దత్తాత్రేయ శాస్త్రి, బ్రాహ్మణ క్రెడిట్ కో ఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్ నందివెలుగు రామకృష్ణ శర్మ, లక్కరాజు లక్ష్మణరావు, దావులూరి శ్యాంసుందర్‌శర్మ, మల్లెల శ్రీనివాస్, కంభంపాటి మూర్తి, వాడపల్లి శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తిరుపతమ్మ గోపయ్య స్వాముల బ్రహ్మోత్సవాలు

తెనాలి అర్బన్, మార్చి 26: స్థానిక రామలింగేశ్వరపేటలోని శ్రీలక్ష్మీ తిరుపతమ్మ గోపయ్యస్వాముల బ్రహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం పూజలు, యాగాలు జరిపించారు. దాతల సహకారంతో పెద్దఎత్తున అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ గుంటూరు కోటేశ్వరరావు, హరిదాసు గౌరీశంకర్, మామిడిబత్తుల సుబ్బన్న, కొండూరు శివయ్య, కాళిదాసు ప్రభుదాసు, మట్టుపల్లి గోపాల్, మహిళ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎస్సీ ,ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్లలో తీవ్ర అన్యాయం

గుంటూరు సిటీ, మార్చి 26: జిల్లాలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్లలో తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ నాగిశెట్టి ధర్మయ్య ఆరోపించారు. ఈ మేరకు మంగళవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన ప్రమోషన్లను వేరే వర్గాల వారితో భర్తీ చేస్తున్నారని పేర్కొన్నారు. పి చినబాబు, లామ్‌రాజు, గోవింద నాయక్‌లకు రూల్ఆఫ్‌రిజర్వేషన్ ప్రకారం రావలసిన ప్రమోషన్లు దక్కనీయకుండా కుట్రలు చేశారని, వారికి రావలసిన ప్రమోషన్లను భారీమొత్తంలో ముడుపులు తీసుకుని వేరేవారికి ఇచ్చారని ధర్మయ్య ఆరోపించారు. ఈ విషయాలను జిల్లా కలెక్టర్, ఇతర ఉన్న అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఏ విధమైన చర్యలు తీసుకోకపోవడం విచారకరమన్నారు. ఎస్సీ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న అంబటి అనిల్ కుమార్ ఐదు నెలల జీతాన్ని పెండింగ్‌లో పెట్టడం కూడా అమానుషమే అని అన్నారు. జిల్లాలో జరుగుతున్న ఇటువంటి దుర్మార్గాలకు వ్యతిరేకంగా తమ ధర్మ పోరాటానికి సిద్ధమవుతున్నామని ధర్మయ్య ప్రకటించారు.

ముస్లింల సంక్షేమాన్ని విస్మరించిన వైసీపీ: ధూళిపాళ్ళ



సమావేశంలో మాట్లాడుతున్న ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్

పొన్నూరు టౌన్, మార్చి 26: ముస్లింల సంక్షేమాన్ని వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని మాజీ ఎమ్మెల్యే సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ఆరోపించారు. పొన్నూరు పట్టణంలోని 4, 5, 20, 21 వార్డులకు చెందిన ముస్లిం మహిళలతో మంగళవారం ఆత్మీయ సమావేశంలో నరేంద్రకుమార్ పాల్గొన్నారు. పలువురు ముస్లిం మహిళలు మాట్లాడుతూ కరెంటు బిల్లులు అధికంగా వస్తున్నాయని, ఇంటి స్థలం ఎక్కువగా ఉందని పింఛన్లు నిలిపివేసారని ఆరోపించారు. దుల్హన్ పథకం నిలిపివేయటం వల్ల పేద యువతుల వివాహాలకు ఇబ్బందిగా ఉందని ఆరోపించారు. తొలగించిన పింఛన్లు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే నిరుపేదలకు నివేశన స్థలం అందచేసి రుణం ఇప్పించాలని కోరారు. అలాగే పట్టణంలో చిన్నపిల్లలను గంజాయికి బానిసలుగా చేయటం వల్ల పేద కుటుంబాలు చిన్నాభిన్నం అయిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం నరేంద్రకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు మొదటిసారిగా కరెంటు బిల్లులు కలపటం ద్వారా అనేకమంది పేదలు పథకాలకు దూరం అయ్యారని ఆరోపించారు. ముస్లిం సమాజం కూడా గత ప్రభుత్వ పాలనను ప్రస్తుత ప్రభుత్వంలో పోల్చి చూడాలన్నారు. 2014 నుంచి 2019 వరకు రాష్ట్రంలో ముస్లింలకు అమలుచేసిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. బీజేపీతో కలిసి వున్నప్పుడే అనేక సంక్షేమ పథకాలను అమలు చేశామని గుర్తుచేశారు. ఇమాములు, మౌజన్లకు వేతనాలు ఇవ్వటం, మసీదుల మరమ్మతులకు నిధులు ఇచ్చామన్నారు. దుల్హన్ పథకానికి వైసీపీ ప్రభుత్వం విద్యార్హతను పెట్టడంతో పథకం వల్ల లబ్ధిపొందే వారి సంఖ్య తగ్గిపోయిందన్నారు. టీడీపీ వస్తేఆధార్ తొలగిస్తారని, రేషన్ తొలగిస్తారని, సంక్షేమ పథకాలు నిలిపివేసారని వైసీపీ చేస్తున్న అసత్య ప్రచారాలను నమ్మవద్దని పిలుపునిచ్చారు. పేద కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తున్న గంజాయిని అరికట్టేలా చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో అధ్వానంగా ఆటో కార్మికుల పరిస్థితి

● నాదెండ్లను కలిసి వివరించిన వీరవల్లి మురళి

తెనాలి రూరల్, మార్చి 26: వైసీపీ పాలనలో ఆటో కార్మికుల పరిస్థితి అధ్వానంగా మారిందని, కార్మికులకు అండగా నిలవాలని తెలుగునాడు ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షుడు వీరవల్లి మురళి జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్‌కు విన్నవించారు. మంగళవారం ఆటోయూనియన్ నాయకులతో కలిసి వీరవల్లి మురళి, అంగలకుదురు ఉపసర్పంచ్ కనగాల నాగభూషణంలు తెనాలి జనసేన పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ పీఏసీ చైర్మన్ తెనాలి ఎమ్మెల్యే అభ్యర్థి నాదెండ్ల మనోహర్‌ను కలిసి ఆటో కార్మికుల సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రోడ్లు అధ్వానంగా తయారయ్యాయని ఆరోపించారు. ఆ రోడ్ల వల్ల ఆటోలు తరచూ మరమ్మతులకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా రోడ్లు సరిగాలేకపోవడంతో ఇప్పటికే అనేకమంది ఆటో కార్మికులు ప్రమాదాల బారినపడి ప్రాణాలు కోల్పోగా మరికొందరు క్షతగాత్రులుగా మిగిలారని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం సంక్షేమం పేరుతో పథకాలు ఇస్తున్నామని చెబుతుందే తప్ప కార్మికుల రక్షణకు ఎటువంటి చర్యలు చేపట్టలేదని విమర్శించారు. టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కార్మికులకు అండగా ఉండేలా ఇన్సూరెన్స్‌ను రద్దు చేయడంతో పాటు అధ్వానంగా ఉన్న రోడ్లను బాగుచేయించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ఆటో కార్మికులకు అండగా నిలవాలన్నదే ఎన్డీఏ కూటమి ముఖ్య ఉద్దేశమన్నారు. ఆటో కార్మికుల కష్టాలు తనకు తెలుసునని వారికోసం తాము ప్రత్యేకంగా ప్రణాళిక రూపొందించి ఆదుకుంటామన్నారు. తెనాలి నియోజకవర్గంలో ఆటో కార్మికులను ఆదుకునేలా ఇల్లు లేనివారికి నివేశన స్థలాలు అందించడంతో పాటు హెల్త్ ఇన్సూరెన్స్, పిల్లల చదువుకు అండగా ఉంటూ వారి అభ్యున్నతికి పాటుబడతామన్నారు. అధ్వానంగా ఉన్న రోడ్లను బాగుచేయించడంతో పాటు ప్రయాణం సురక్షితంగా జరిగేలా చర్యలు చేపడతామన్నారు. కార్మికపరిషత్ గౌరవ అధ్యక్షుడు వీరవల్లి మురళి కోరినరీతిలో వారికి అన్ని విధాలా అండగా నిలుస్తానని నాదెండ్ల హామీఇచ్చారు. తొలుత యూనియన్ నాయకులు, కార్మికులు కలిసి మనోహర్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు చెన్నుపాటి శ్రీనివాసరరావు, షేక్ సుభాని, రాజు, పెప్సీ గోపి, టీడీపీ నాయకులు కన్నెగంటి మురళీకృష్ణ, ఈదర వెంకటపూర్ణచంద్, ఈదర శ్రీనివాసరావు, ఆలపాటి కిరణ్, వీరవల్లి శ్రీధర్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



నాదెండ్ల మనోహర్‌ను సత్కరిస్తున్న వీరవల్లి మురళి, ఆటోయూనియన్ నాయకులు

వీవీఐటీలో భరతనాట్యం చిత్ర బృందం సందడి

పెదకాకాని, మార్చి 26: భరతనాట్యం చిత్ర బృంద సభ్యులు వీవీఐటీ కళాశాలలో మంగళవారం సందడిచేశారు. యువ నటీ నటులు సూర్యతేజ ఏలే, మీనాక్షి గోస్వామి హీరోహీరోయిన్లుగా కేవీఆర్ మహేంద్ర దర్శకత్వంలో రూపొందుతున్న హాస్యకథ చిత్రం భరతనాట్యం. ఈ చిత్రం ఏప్రిల్ 5న విడుదల కానున్న నేపథ్యంలో చిత్ర బృంద సభ్యులు వీవీఐటీ కళాశాలకు ప్రచారం నిమిత్తం వచ్చారు. కార్యక్రమంలో వీవీఐటీ ప్రిన్సిపాల్ మల్లికార్జునరెడ్డి, హీరో సూర్య తేజ, హీరోయిన్ మీనాక్షి, డైరెక్టర్ మహేంద్ర చిత్ర నటీనటులు పాల్గొన్నారు. హీరో సూర్యతేజ మాట్లాడుతూ, చిత్రం అన్నివర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని ఆసక్తికర కథాకథనంతో హాస్య ప్రధానంగా ఈ చిత్రాన్ని రూపొందించారని తెలిపారు. డైరెక్టర్ మహేంద్ర మాట్లాడుతూ, ఈ చిత్రం విభిన్నమైన కథతో రూపొందించబడినదని, ఈ చిత్రాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం చిత్ర బృందం విద్యార్థులతో కలిసి నృత్యాలు సెల్ఫీలతో సందడి చేసింది.



నంబూరు వీవీఐటీ కళాశాలలో సందడి చేస్తున్న చిత్ర బృందం

రావి నిర్ణయానికి కట్టుపడి పనిచేస్తాం

● వైసీపీ నాయకుడు షేక్ తజుముల్ బేగ్

పొన్నూరు టౌన్, మార్చి 26: రావి వెంకటరమణ నిర్ణయం మేరకు కట్టుబడి పనిచేయనున్నట్లు వైసీపీ నాయకుడు షేక్ తజుముల్ బేగ్ అన్నారు. మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో తజుముల్ బేగ్ మాట్లాడుతూ వైసీపీ ఏర్పడిన నాటి నుంచి రావి వెంకటరమణ పార్టీ కోసం పనిచేశారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ బలోపేతానికి పనిచేసినట్లు చెప్పారు. టీడీపీకి వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేసినట్లు గుర్తుచేశారు. 2019 ఎన్నికల్లో వేరొక అభ్యర్థిని అధిష్ఠానం పంపిన్నప్పటికి ఆ అభ్యర్థి గెలుపుకోసం ప్రతి కార్యకర్త పాటుపడినట్లు చెప్పారు. ఈ పర్యాయం కూడా కొత్త అభ్యర్థిని అధిష్టానం పంపటంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం అవుతోందన్నారు. అయితే తమ నాయకుడు రావి వెంకటరమణ తీసుకునే ఏ నిర్ణయానికైనా తాము కట్టుపడి పనిచేస్తామని స్పష్టం చేశారు. సమావేశంలో షేక్ సుల్తాన్, గేర సుబ్బయ్య, విజయబాబు, షేక్ వాహిదుల్లా, శివ రామకృష్ణ, కటికల చంద్రకుమార్, మురళీకృష్ణ, సీహెచ్ శ్రీనివాసాచారి, అక్కిబులయ్య, టి.గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

నూతన భవన సముదాయానికి దాతలు సహకరించాలి

● కేజేఎస్ఎస్ జీవితకాల చైర్మన్ నూతక్కి రామకృష్ణ ప్రసాదు

● వసతి గృహానికి రూ.6 లక్షలు అందజేసిన సామినేని



నూతక్కి రామకృష్ణ ప్రసాదుకు చెక్కును అందజేస్తున్న సామినేని కోటేశ్వరరావు

గుంటూరు (తూర్పు), మార్చి 26: స్థానిక జేకేసీ రోడ్డులో నూతనంగా నిర్మిస్తున్న నూతన భవన సముదాయానికి దాతలు అండగా నిలవాలని కమ్మ జన సేవా సమితి జీవితకాల చైర్మన్, సంకల్ప రాయబారి నూతక్కి రామకృష్ణ ప్రసాదు పిలుపునిచ్చారు. నూతనంగా నిర్మించే భవన సముదాయంలో ఒక గదికి అయ్యే ఖర్చు రూ 6లక్షల విరాళంగా అనంతలక్ష్మి స్పిన్నింగ్ మిల్‌చైర్మన్, కేజేఎస్ఎస్ అధ్యక్షుడు సామినేని కోటేశ్వరరావు ప్రకటించారు. మంగళవారం బృందావన్‌గార్డెన్స్, కుందుల రోడ్డులోని బాలికల వసతి గృహంలో చెక్కును నూతక్కి రామకృష్ణ ప్రసాదుకు అందించారు. అనంతరం సామినేని కోటేశ్వరరావు మాట్లాడుతూ నూతక్కి రామకృష్ణ ప్రసాదు స్ఫూర్తితో ఈ విరాళాన్ని ఇస్తున్నట్లు వివరించారు. నూతక్కి రామకృష్ణ ప్రసాదు దంపతులు భవన సముదాయానికి రూ.20కోట్లు విరాళాన్ని ప్రకటించారని, అందులో ఇప్పటికే రూ.8కోట్లు ఇచ్చారని తెలిపారు. మిగిలిన మొత్తం త్వరలోనే అందజేస్తామని నూతక్కి చెప్పారని వివరించారు. స్థానిక దాతలు ఎంతఇస్తే అంత విరాళాన్ని తాముజతచేస్తామనే నూతక్కి రామకృష్ణప్రసాదు (ఎన్ఆర్ఐ) పథకం కింద దాతలు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో సమితి గౌరవ అధ్యక్షుడు వంకాయలపాటి బలరామకృష్ణయ్య, కోశాధికారి గోరంట్ల పున్నయ్య చౌదరి, డాక్టర్ నూతక్కి సీతామహాలక్ష్మి, సామినేని అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

దేశ చరిత్రలోనే ఎలక్టోరల్ బాండ్ల డేటా అతి పెద్ద స్కాం

● అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి

గుంటూరు, మార్చి 26: దేశ చరిత్రలోనే ఎలక్టోరల్ బాండ్ల డేటా అతి పెద్ద స్కాం అని అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి ఆరోపించారు. అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో మంగళవారం 'ఎలక్టోరల్ బాండ్లు - అవినీతి' అనే అంశంపై జరిగిన చర్చా కార్యక్రమంలో విశ్లేషకులు విద్యావేత్తలు మాట్లాడారు. ఈ సందర్భంగా శివరామిరెడ్డి మాట్లాడుతూ బాండ్ల రూపంలో ఆయా ప్రభుత్వాలకు ముడుపులు ముట్టచెప్పిన వారందరూ ప్రభుత్వాల నుంచి విస్తృత స్థాయిలో ఉపయోగం పొందిన వారేనని విమర్శించారు. ఎలక్టోరల్ బాండ్లు కొనుగోలు చేసిన 41 కంపెనీలు కేంద్ర ఏజెన్సీల దాడులు ఎదుర్కొన్నవేనని ఆ కంపెనీల నుంచి అధికారంలో ఉన్న బీజేపీకి 2471 కోట్లు అందిన మాట వాస్తవమని ఆందోళన వ్యక్తం చేశారు. ఎలక్టోరల్ బాండ్లు కొనుగోలుచేసి విరాళం ఇచ్చిన 33 కంపెనీలు 172 మేజర్ కాంట్రాక్టులను ప్రాజెక్టు అనుమతులను కేంద్ర ప్రభుత్వం నుంచి పొందారన్నారు. ఈ విధంగా పొందిన కాంట్రాక్టుల ప్రాజెక్టుల విలువ మొత్తం 3.7లక్షల కోట్లని ఆరోపించారు. షేర్ మార్కెట్‌కి సంబంధించి నిఫ్టీ లిస్టెడ్ కంపెనీలు 640 కోట్లు, ఎనిమిది సెన్సెక్స్ లిస్టెడ్ కంపెనీలు 337 కోట్ల విలువ చేసే ఎలక్టోరల్ బాండ్లు కొనుగోలు చేశాయని, వారు కొనుగోలు చేసిన దాంట్లో 81 శాతం కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీకే వెళ్లాయని విమర్శించారు. చర్చలో అధ్యాపకులు కె.జయకుమార్, సంస్థ సీనియర్ సభ్యులు అర్.వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.



అత్తోటలో ఎన్నికల కరపత్రాలను పంపిణీ చేస్తున్న డాక్టర్ మనోహరం

ఉమ్మడి అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలి

● ఎమ్మెల్యే అభ్యర్థి మనోహర్ సతీమణి మనోహరం

కొల్లిపర, మార్చి 26: జనసేన, టీడీపీ, బీజేపీ ఉమ్మడి అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని జనసేన పీఏసీ చైర్మన్, తెనాలి ఎమ్మెల్యే అభ్యర్థి నాదెండ్ల మనోహర్ సతీమణి డాక్టర్ మనోహరం అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అత్తోటలో ఆమె స్థానిక నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్ళి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా మనోహరం మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఇంటికి సంక్షేమం, అభివృద్ధి ఫలాలు అందాలంటే చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రి చేయాలన్నారు. కార్యక్రమంలో జనసేన, టీడీపీ నాయకులు యర్రు వెంకయ్యనాయుడు, బొద్దులూరు అశోక్, దేశబోయిన అయ్యప్ప, కొరారు అంజనేయులు, దాసరి నరసయ్య, టి.నాగరాజు, తుల్లిమిల్లి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆటో బోల్తాపడి వ్యక్తి మృతి

బాపట్ల, మార్చి 26: ఆటో బోల్తాపడి ఓ వ్యక్తి మృతి చెందగా మరో మహిళకు తీవ్రగాయాలయ్యాయి. రూరల్ సీఐ వైశ్రీహరి తెలిపిన వివరాల ప్రకారం పొన్నూరు మండలం మాచవరం గ్రామానికి చెందిన తాడిశెట్టి హరిబాబు కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం బాపట్ల ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్న బంధువులను పరామర్శించేందుకు వచ్చారు. తిరిగి ఇంటికెళ్ళేందుకు బాపట్లలో ఆటో ఎక్కి వెళుతుండగా అప్పికట్లరోడ్డులో సమ్మర్‌స్టోరేజి ట్యాంక్ సమీపంలో ఆటోబోల్తాపడి డ్రైవర్ పక్కనే కూర్చున్న తాడిశెట్టి హరిబాబు (65) అక్కడికక్కడే మృతి చెందాడు. తాడిశెట్టి వెంకటకుమారికి గాయాలు కావటంతో ఆసుపత్రికి తరలించారు. డ్రైవర్‌తోపాటు మిగిలిన వారికి ఎటువంటి ప్రమాదంలేదు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శ్రీహరి తెలిపారు.

స్వయం ఉపాధి కోర్సుల్లో ఉచిత శిక్షణ

గుంటూరు (విద్య), మార్చి 26: యూనియన్ బ్యాంకు గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు సెల్‌ఫోన్ సర్వీసింగ్, కంప్యూటర్ డీటీపీ కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు డైరెక్టర్ జీబీ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాలో పది పాస్ లేదా ఫెయిల్, 19 నుంచి 45 సంవత్సరాలోపు వయసు ఉన్న యువతీ, యువకులు కోర్సులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు తెల్ల రేషన్‌కార్డు, ఆధార్, నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు, పది పాస్ లేదా ఫెయిల్ అయిన జిరాక్స్ సర్టిఫికెట్‌తో యూనియన్ బ్యాంకు, గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ, డోర్‌నంబరు 14-1-14, ఓల్డ్ బ్యాంకు స్ట్రీట్, కొత్తపేట, గుంటూరు (0863-2336912, 9700687696)లో సంప్రదించాలని సూచించారు.

నృసింహుని మాలధారుల గిరి ప్రదక్షణ

మంగళగిరి సిటీ, మార్చి 26: పానకాల లక్ష్మీనృసింహస్వామి మాలధారణ చేసిన భక్తులు మంగళవారం తమ దీక్షలను విరమించారు. ఉదయం పది గంటలకు ఎగువ సన్నిధిలోని పానకాలస్వామి ఆలయంలో ఇరుముడులు కట్టించుకుని కాలిబాటన ద్వారకానగర్‌లోని శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయాన్ని చేరుకున్నారు. అక్కడినుంచి మేళతాళాలు, కనక తప్పెట్లతో గిరి ప్రదక్షిణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం దిగువ సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.